## ప్రతి నియోజకవర్గంలో అన్నక్యాంటీన్: నారాయణ

అధికారులతో సమీక్షిస్తున్న మంత్రులు, కలెక్టర్

**పాలకొల్లు, న్యూస్‌టుడే:** పుర పాలక సంఘాలకే పరిమితమైన అన్న క్యాంటీన్లను నియోజకవర్గ కేంద్రాల్లోనూ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పురపాలక శాఖ మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. పాలకొల్లు పురపాలక సంఘ కార్యాలయంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కలెక్టర్ నాగరాణితో కలిసి జిల్లా అధికారులతో ఆదివారం సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ... పట్టణ ప్రణాళిక విభాగంలో దరఖాస్తులు అపరిష్కృతంగా ఉండటంపై టీపీవోను ప్రశ్నించారు. లేఅవుట్లలో ఏవైనా లోపాలుంటే సంబంధిత యజమానులకు తెలియజేసి పరిష్కరించాలని.. అంతేకానీ అనుమతులు ఇవ్వకుండా తిప్పించుకోవడం భావ్యం కాదన్నారు. పురపాలక కమిషనర్ విజయసారథి, నాయకులు జీవీ, పెచ్చెటి బాబు, ధనాని సూర్యప్రకాశ్, పీతల శ్రీను, కబర్దీ, జక్కంపూడి కుమార్ పాల్గొన్నారు.

**అనుభవ సారథి చంద్రబాబు..** ఖజానాలో చిల్లిగవ్వ లేకపోయినా అపార అనుభవమున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండటం రాష్ట్రానికి అదృష్టమని మంత్రి నారాయణ అన్నారు. జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కలెక్టర్ నాగరాణితో కలిసి పట్టణంలో ఆదివారం పర్యటించారు. స్థానిక తాగునీటి పథకం, శ్మశానవాటిక, అబ్దుల్‌కలాం, రామ గుండం ఉద్యాన వనాలు, ఎన్టీఆర్ కళాక్షేత్రం, అన్న క్యాంటీన్, టిడ్కో సముదాయాలను పరిశీలించారు. అసంపూర్తి పనుల పూర్తికి కావాల్సిన నిధులకు సంబంధించి పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రామానాయుడు మాట్లాడుతూ... రాజధాని నిర్మాణంలో మంత్రి నారాయణ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, ఎన్డీయే నాయకులు, టిడ్కో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## స్పిల్‌వే నుంచి 2.86 లక్షల క్యూసెక్కులు

**పోలవరం, న్యూస్‌టుడే:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరిలో వరద నెమ్మదిగా పెరుగుతోంది. పోలవరం ప్రాజెక్ట స్పిల్‌వే వద్ద ఆదివారం సాయంత్రానికి నీటి మట్టం 28.70 మీటర్లకు చేరింది. 48 గేట్ల ద్వారా 2.86 లక్షల క్యూసెక్కులు దిగువకు వెళుతున్నట్లు జల వనరులశాఖాధికారులు తెలిపారు.

వ్యాపారులు చెప్పిందే ధర! 8లో
కొల్లేరులో దూకిన బాలుడు

## దివ్యాంగ విద్యార్థులకు ఊరట

**వారి ఖాతాల్లోకే పింఛను నగదు**

**భీమవరం వన్‌టౌన్, పాలకోడేరు, న్యూస్‌టుడే:** వసతి గృహాలు, గురుకులాల్లో చదివే దివ్యాంగ విద్యార్థులు ప్రతి నెలా పింఛను నగదు కోసం స్వగ్రామాలకు రావాల్సి వచ్చేంది. దీని కోసం కళాశాలలు, పాఠశాలలకు ఒకటి రెండు రోజులు సెలవు పెట్టి వ్యయ ప్రయాసలకోర్చి సొంతూళ్లకు పరుగులు పెట్టేవారు. ఈ ఇబ్బందులను గుర్తించి కూటమి ప్రభుత్వం దివ్యాంగ విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లోనే పింఛను సొమ్ము జమ చేసేలా నిర్ణయం తీసుకుంది.




**నవంబరు నుంచి..** దివ్యాంగులకు వయసుతో సంబంధం లేకుండా 45 శాతం వైకల్యం ఉంటే ప్రభుత్వం పింఛను మంజూరు చేస్తుంది. ఈ పింఛను పొందుతున్న వారిలో దూరప్రాంతాల్లో చదువుకుంటున్న వారు వేల సంఖ్యలో ఉన్నట్లు అంచనా. నవంబరు 1 నుంచి వారి ఖాతాల్లోనే పింఛను జమ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే గ్రామ, వార్డు సచివాలయాల వారీగా జాబితాలు సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ వెసులుబాటును దూర ప్రాంతాల్లో చదువుకుంటూ వారి బ్యాంకు ఖాతాలో నగదు జమకు అంగీకరించిన వారికే పరిమితం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివరాలు సేకరించిన తరువాత ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొత్త విధానాన్ని అమలు చేస్తామని డీఆర్‌డీఏ పీడీ వేణుగోపాల్ తెలిపారు.

**వినూత్న మార్పులతో..** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పింఛన్ల పంపిణీలో వినూత్న మార్పులు తీసుకొచ్చింది. ప్రతి నెల 1వ తేదీనే ఇంటింటికీ వెళ్లి నూరు శాతం పింఛన్ల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంది. 1వ తేదీ సెలవు అయితే 31నే లబ్ధిదారులకు నగదు అందించే విధానాన్ని అమల్లోకి తెచ్చింది. అవకతవకలకు అడ్డుకట్ట వేసేందుకు వేలిముద్ర స్కానర్లు కొనుగోలుకు నిర్ణయం తీసుకుంది. వివిధ అవసరాల నిమిత్తం ఇతర ప్రాంతాల్లో ఉంటున్న లబ్ధిదారులు పింఛన్లను బదిలీ చేసుకునే అవకాశం కల్పించింది.

## ప్లాస్టిక్ పరిశ్రమ వద్దంటూ ఆందోళన

**ఆకివీడు, న్యూస్‌టుడే:** ఆకివీడు సమతానగర్ ప్రాంతంలో ప్లాస్టిక్ కనికల తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయొద్దంటూ స్థానికులు ఆందోళనకు దిగారు. పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన యంత్రాలను శనివారం రాత్రి ఆ ప్రాంతంలో దిగుమతి చేస్తుండగా స్థానికులు అడ్డుకున్నారు. గతంలోనూ ఇక్కడ ప్లాస్టిక్ పరిశ్రమ ఏర్పాటుకు యత్నించగా స్థానికులు అడ్డుకుని అధికారులకు ఫిర్యాదు చేశారు. కొల్లేరు 5వ కాంటూరు పరిధిలో పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి లేదని అధికారులు పనులు నిలుపుదల చేయించారు. తాజాగా శనివారం రాత్రి యంత్రాలను దిగుమతి చేస్తుండగా స్థానికులు గుర్తించి ఆటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆ శాఖ సిబ్బంది అక్కడకు చేరుకుని యంత్రాల దిగుమతిని అడ్డుకున్నారు.

# ఈనాడు పశ్చిమగోదావరి

- గతేడాది రోడ్డు ప్రమాదానికి గురైన మహిళను భీమవరం ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకెళ్లగా వెంటిలేటర్ లేకపోవడంతో ఏలూరు వెళ్లాలని సూచించారు. మార్గమధ్యలో ఆమె ప్రాణాలు కోల్పోయింది.
- ఇటీవల ప్రమాదానికి గురైన ఓ యువకుడిని తాడేపల్లిగూడెం ప్రాంతీయాసుపత్రికి తీసుకెళ్లగా ఏలూరు ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ప్రాణాలకు ప్రమాదం ఉండటంతో ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు.
- కామరపుకోటకు చెందిన వృద్ధుడు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఆయనను ఏలూరు సర్వజన ఆసుపత్రికి తీసుకెళ్లగా విజయవాడకు సిఫార్సు చేశారు. అంత దూరమంటే ప్రాణాలకు ముప్పని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. రూ.3 లక్షలు అప్పు చేసి చెల్లించామని రోగి బంధువులు వాపోయారు.

**ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు మార్కెట్, అత్తిలి, నరసాపురం, పాలకొల్లు గ్రామీణం, న్యూస్‌టుడే:** సర్కారు వైద్యాలయాల్లో అత్యవసర వైద్యం అటకెక్కింది. ఆయువుకు ఊపిరినందించాల్సిన వెంటిలేటర్లు నిరుపయోగంగా మారాయి. ఇతర ఆస్పత్రికి తీసుకెళ్లాలన్న సిఫార్సులతో మార్గం మధ్యలోనే ప్రాణాలు ఆవిరవుతున్నాయి. సిబ్బంది కొరత..అరకొర సదుపాయాలతో దవఖానాలు కునారిల్లుతున్నాయి.

పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో కొనుగోలు చేసిన ఆక్సిజన్ సిలిండర్లతోనే వైద్యం

# ఊపిరి పోయని వైద్యాలయాలు..!

**ఉమ్మడి జిల్లాలో జిల్లా ఆసుపత్రులు 1**
**ప్రాంతీయ**
**ఏలూరు 3**
**పశ్చిమ 4**

**ఇదీ పరిస్థితి..**

- తాడేపల్లిగూడెం ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రతి రోజు 300 వరకు ఓపీ ఉంటుంది. వెంటిలేటర్లు మూలకు చేరాయి.
- నరసాపురం ప్రాంతీయ ఆసుపత్రిలో 15 వెంటిలేటర్లు ఉన్నాయి. అవసరమైన వైద్య, సాంకేతిక సిబ్బంది, ఫిజియోథెరపిస్ట్ లేకపోవడంతో అలంకారప్రాయంగా మారాయి.
- తణుకులోని జిల్లా ఆసుపత్రిలో ఐసీయూ వార్డు లేదు. రెండు వెంటిలేటర్లు మాత్రమే ఉన్నాయి. రోగుల పరిస్థితిని బట్టి ఇతర జిల్లా ఆసుపత్రులకు సిఫార్సు చేస్తున్నారు. ప్రతిరోజు 500కు పైనే ఓపీ ఉంటున్నా వెంటిలేటర్ల సంఖ్య పెంచలేదు.
- పాలకొల్లు ప్రాంతీయ ఆసుపత్రిలో వెంటిలేటర్లు లేవు. ప్రతి రోజు ఓపీ 300 నుంచి 400 వరకు ఉంటుంది.

### మూలకు చేరిన వెంటిలేటర్లు

ఐసీయూలో ఏర్పాటు చేసిన వెంటిలేటరు పరికరం

ఉమ్మడి జిల్లాలోని ప్రాంతీయ ఆసుపత్రులకు రూ.లక్షల విలువ చేసే వెంటిలేటర్లు సమకూర్చారు. సిబ్బంది లేక, మరమ్మతులు, సాంకేతిక కారణాలతో చాలా వరకు మూలకు చేరాయి. శ్వాస తీసుకోలేనివారు, గుండె, మెదడు పనితీరు సరిగా లేని వారు, కోమా, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించాల్సి ఉంది. అత్యవసర వైద్య సేవలు అవసరమైనప్పుడు కాకినాడ, ఏలూరు, గుంటూరు ఆసుపత్రులకు తీసుకెళ్లాలని వైద్యులు సూచిస్తున్నారు. దీంతో మార్గమధ్యలోనే ప్రాణాలు పోతున్నాయి. ఒకవేళ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్తే ఐసీయూ, వెంటిలేటర్, ఇతర ఖర్చులంటూ రోజుకు రూ.35 వేల నుంచి రూ.50వేల వరకు ఖర్చవుతుందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వేదన మిగిల్చిన నైరుతి

**కుండపోత వానలతో జిల్లా అతలాకుతలం**

**కుక్కునూరు, న్యూస్‌టుడే:** నైరుతి రుతు పవనాలు తిరోగమనం పట్టాయి. అయితే ఈ ఏడాది ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వాసులకు అవి వేదన మిగిల్చాయి. జూన్ రెండో వారం నుంచి సెప్టెంబరు రెండో వారం వరకు భారీ వర్షాలు కురిశాయి. జలాశయాలు నిండుకుండలా మారాయి. మరో వైపు గోదావరి నదికి భారీగా వరదలు వచ్చి, విలీన మండలాలు దాదాపు నెల రోజులపాటు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఎన్నడూ లేని విధంగా కొల్లేరు సరస్సుకు భారీగా వరద చేరడంతో గ్రామాల్లోకి నీరు చేరింది. వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. పశ్చిమలోని లంక గ్రామాలు వరద తాకిడికి గురయ్యాయి. రహదారులు ధ్వంసమయ్యాయి.

ఏలూరు జిల్లాలో గతేడాది-ప్రస్తుత సంవత్సరం జూన్ నుంచి సెప్టెంబరు 13 వరకు కురిసిన వర్షపాతం వివరాలు

| సంవత్సరం | సాధారణం (మి.మీ.) | కురిసింది | వ్యత్యాసం | వర్షం కురిసిన రోజులు |
|---|---|---|---|---|
| 2024-25 | 667.7 | 972.34 | +43.45% | 51 |
| 2023-24 | 683.39 | 479.75 | -29.8% | 42 |

- వేల ఎకరాలు ఉన్నా.. ఆదాయం రాని వైనం
- గొల్లపల్లి ఆలయంలో కౌలు కుంభకోణం
- రాజకీయ ఒత్తిళ్లతో కనిపించని చర్యలు

ఈనాడు, ఏలూరు

జీవీడు మండలం గొల్లపల్లి రఘునాథస్వామి ఆలయానికి దాదాపు 3,400 ఎకరాల భూములున్నా ఆలయ నిర్వహణకు ఆపసోపాలు పడుతున్న దైన్య స్థితి. భూములు కౌలుకు తీసుకున్న రైతుల్లో చాలా మంది కౌలు చెల్లించని పరిస్థితి. దీంతో ఆలయానికి రూ.కోట్లలో రావాల్సిన ఆదాయం రూ.లక్షలకు పడిపోయింది. వసూలు చేయాల్సిన అధికారులు ఏళ్ల నుంచి చోద్యం చూస్తున్నారు.

**కౌలు.. రూ.కోట్లలో.. చెల్లింపు రూ.లక్షల్లో..** గొల్లపల్లి రఘునాథస్వామి ఆలయానికి 3,356.23 ఎకరాల వ్యవసాయ భూములున్నాయి. వీటిని వివిధ ప్రాంతాలకు చెందిన 1050 మంది రైతులకు కౌలుకు ఇచ్చారు. ఇందులో కోకో, కొబ్బరి, ఆయిల్‌పామ్, జామాయిల్, టేకు, మిరియం, వేరుశనగ, మొక్కజొన్న, చెరకు, పత్తి, కూరగాయలు.. ఇలా భారీగా ఆదాయం వచ్చే పంటలు పండిస్తున్నారు. గత అయిదేళ్లలో దేవాలయానికి కౌలు కింద రూ.48.5 కోట్లు చెల్లించాల్సి ఉంది. రైతులు మాత్రమే రూ.3.73 కోట్లు చెల్లించారు.




**అంతా రాజకీయం..** కౌలుకు తీసుకున్న రైతుల్లో 90 శాతం మంది పెద్ద తలకాయలే. వారు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అనుకూలంగా ఉంటూ కౌలు చెల్లించకుండా గోల్‌మాల్ చేస్తున్నారు. గత అయిదేళ్ల వైకాపా పాలనలో భారీగా కౌలు సొమ్ము ఎగ్గొట్టి జేబులు నింపుకొన్నారు. చట్టం ప్రకారం ఈ భూములు అన్య మతస్థులకు కౌలుకు ఇవ్వకూడదు. దాదాపు 200 ఎకరాల భూములు అన్యమతస్థుల చేతిల్లో ఉన్నాయి. వీరు కౌలు కూడా కట్టడం లేదు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు చేతులెత్తేశారు. ఈ అంశమై ఈవో నల్లూరి సతీష్‌కుమార్‌ను వివరణ కోరగా కౌలు చెల్లించేందుకు నిరాకరించిన వారికి నోటీసులు జారీ చేస్తున్నాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలుంటాయని తెలిపారు.

ఫ్లాష్.. ఫ్లాష్..

## పెదమల్లంలో అక్రమంగా ఇసుక తరలింపు

**ప్రశ్నించిన జనసైనికులపై తిరగబడ్డ వైకాపా నాయకులు**

**ఆచంట (మార్టేరు), న్యూస్‌టుడే:** గతంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని పగలు, రాత్రి తేడా లేకుండా గోదావరిలోని ఇసుక దోచుకున్న వైకాపా శ్రేణులు అధికారం కోల్పోయినా తమ పంథా మార్చుకోవడం లేదు. కొద్దిరోజులుగా రాత్రి సమయంలో గుట్టుగా ఇసుక తరలిస్తున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న జనసైనికులు ఆదివారం అర్ధరాత్రి అడ్డుకున్నారు. ఆచంట మండలం పెదమల్లంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళ్తే.. గ్రామ పరిధిలో గోదావరి నుంచి కొందరు ఇంజిన్ పడవలో ఇసుక తరలిస్తున్నారు. అప్పటికే అక్రమ ఇసుక రవాణాపై సమాచారం ఉండటంతో జనసేన నాయకులు పట్టుకొని ప్రశ్నించారు. దానికి వారి నుంచి ఎటువంటి సమాధానం రాకపోగా తిరిగి జనసేన నాయకులపైనే తిరగబడ్డారు. దీంతో స్థానికంగా కొంత ఉద్రిక్తత నెలకొంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడి చేరుకుని వివరాలు సేకరించడంతోపాటు ఇరువర్గాలను అక్కడి నుంచి పంపించేశారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.

## పాఠశాలలకు పూర్వవైభవం

**3, 4, 5 తరగతులు వెనక్కి తీసుకురావడంపై హర్షం**

**ఈనాడు డిజిటల్, భీమవరం, అత్తిలి, న్యూస్‌టుడే:** అక్షరాలు దిద్దించి ఎందరినో ఉన్నత శిఖరాలకు చేర్చిన ఘనత ప్రభుత్వ పాఠశాలలది. కాన్వెంట్లు, ప్రైవేటు పాఠశాలలు లేనిరోజుల్లో వాటి ఒడిలో చదువుకున్న ఎంతోమంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. అలాంటి వాటిని గత వైకాపా ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో నిర్వీర్యం చేసింది. కొన్ని ప్రభుత్వ బడులు పిల్లలు లేక వెలవెలబోతుంటే... మరికొందరు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదవాల్సి వస్తోంది. పాఠశాలల విలీనాన్ని రద్దుచేసి ప్రభుత్వ బడులకు పూర్వవైభవం తెచ్చేందుకు ఎన్డీయే ప్రభుత్వం చర్యలు చేపట్టడంపై ఉద్యోగ సంఘాలు, తల్లి దండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



**ఉమ్మడి జిల్లాలో ఇలా..**

| జిల్లా | ప్రాథమిక | ప్రాథమికోన్నత | ఉన్నత |
|---|---|---|---|
| పశ్చిమ గోదావరి | 1,062 | 83 | 207 |
| ఏలూరు | 1,346 | 199 | 262 |

**రద్దయిన ఆరు రకాల బడులు..** వైకాపా హయాంలో తీసుకొచ్చిన శాటిలైట్ ఫౌండేషన్ పాఠశాలలు పూర్వ ప్రాథమిక విద్య (పీపీ)-1, పీపీ-2 బోధించే అంగన్‌వాడీలు; ఒకటి, రెండు తరగతులు బోధించేవి ఫౌండేషన్ పాఠశాలలు; 1-5 తరగతులు నిర్వహించేవి ఫౌండేషన్ ప్లస్; 3-8 తరగతులు నిర్వహించేవి ప్రీ హైస్కూళ్లు, 8-10 తరగతులు నిర్వహించేవి హైస్కూళ్లు, 3 నుంచి ఇంటర్మీడియట్ వరకు హైస్కూలు ప్లస్‌గా విభజించారు. వీటిని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలుగా మార్చనున్నారు.

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విలీన ప్రక్రియపై అనేక నిరసనలు వెల్లువెత్తాయి. తొలుత 250 మీటర్ల పరిధిలోని 216 ప్రాథమిక బడుల నుంచి 3, 4, 5 తరగతులకు చెందిన సుమారు 16వేల మంది విద్యార్థులను 197 ఉన్నత పాఠశాలల్లో విలీనం చేశారు. 40 ఉన్నత పాఠశాలల్లో మాత్రమే విద్యార్థుల సంఖ్యకు తగినన్ని తరగతి గదులు ఉండటంతో వాటిని విలీనం చేశారు. మిగిలిన వాటి ప్రక్రియ నిలిచిపోగా ఒక కిలోమీటరు పరిధిలోని ఉన్నత పాఠశాలల విలీన జాబితాలోకి మార్చారు. జిల్లాల పునర్విభజన తర్వాత ఏలూరులో 189, పశ్చిమ గోదావరి జిల్లాలో 136 పాఠశాలలను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేశారు. తల్లి దండ్రులు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల ఆందోళనతో 18 పాఠశాలల విలీనం నిలిచిపోయింది.

**ఉపాధ్యాయుల్లో నిర్వేదం..** జీవో 117తో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేయడంతో ఏకోపాధ్యాయ పాఠశాలలు పెరిగిపోగా, విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న అనేక బడులు మూతబడ్డాయి. అదనపు పని భారం, ఒత్తిడితో ఉపాధ్యాయుల్లో నిర్వేదం నింపింది. ఉపాధ్యాయులను మిగులు చూపుతూ ఇతర పాఠశాలల్లో సర్దుబాటు చేశారు. క్షేత్రస్థాయిలో సాధ్యాసాధ్యాలను పరిశీలించకుండా చేపట్టడంతో తరగతి గదులు లేకపోవడం, ఉపాధ్యాయుల కొరతతో ఆరుబయట, వరండాల్లోనే నేటికీ తరగతులు నిర్వహిస్తున్నారు. నాడు-నేడు అంటూ అదనపు తరగతులు నిర్మాణాలు చేపట్టినా పూర్తయిన దాఖలాలు లేవు.

# పుర సమరానికి సన్నద్ధం!

- మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు
- భీమవరం నాయకుల్లో ఉత్సాహం

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** జిల్లా కేంద్రమైన భీమవరం పురపాలక ఎన్నికల నిర్వహణ దిశగా అడుగులు పడుతున్నాయి. నగరపాలక సంస్థగా వర్గీకృతి తరువాతే ఎన్నికలు జరుగుతాయని భావిస్తున్న తరుణంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ భీమవరంలో ఆదివారం చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. స్థానిక నాయకులంతా చర్చించుకుని ఓ నిర్ణయానికి వస్తే ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించుకోవచ్చని ఆయన సంకేతాలిచ్చారు. పాలకమండలి ఉంటే ఆర్థిక సంఘం నిధులు, కేంద్ర పథకాలతో అభివృద్ధి వేగవంతమవుతుందని మంత్రి స్పష్టం చేశారు.

**రూ.40 కోట్లకు కోత..** అయిదేళ్లుగా ఎన్నికలు జరగకపోవడంతో ఆర్థిక సంఘం నిధులు భీమవరానికి దూరమయ్యాయి. వివిధ పథకాల ద్వారా వచ్చిన నిధులను ఇతర అవసరాలకు గత వైకాపా సర్కారు మళ్లించింది. దీంతో దాదాపు రూ.35 కోట్ల నుంచి రూ.40 కోట్ల మేర నిధుల్లో కోత పడినట్లు అంచనా. ఇప్పటికైనా ఎన్నికలు నిర్వహిస్తే కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి వేగవంతమవుతుంది. కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎమ్మెల్యే పుల పర్తి రామాంజనేయులు, కూటమి పార్టీల నాయకుల సమష్టిగా నిర్ణయం తీసుకొంటే జిల్లా కేంద్రమైన భీమవరం ప్రగతి బాట పట్టే అవకాశాలుంటాయి.

**అయిదేళ్లుగా ప్రత్యేకాధికారుల పాలనలో..** భీమవరం పురపాలక సంఘం 2019 జులై 3 నుంచి ప్రత్యేకాధికారుల పాలనలో ఉంది. తాడేరు, చినఅమిరం, రాయలం, కొవ్వాడ-అన్నవరం గ్రామాలను భీమవరంలో విలీనం చేస్తూ గతంలోనే రాజపత్రం విడుదలైంది. దీని ప్రకారం వార్డుల పునర్విభజన కూడా జరిగింది. కానీ కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో గతంలో ఎన్నికలు వాయిదా పడ్డాయి. అయిదేళ్లుగా దీనిపై స్పందన లేకపోవడంతో అభివృద్ధిపై ప్రభావం పడింది. స్థానిక సంస్థల ద్వారా రావాల్సిన నిధులు నిలిచిపోయాయి. ప్రస్తుతం ఆయా గ్రామాలు పంచాయతీ పాలనలోనే కొనసాగుతుండగా వాటికి కూడా ఎన్నికలు జరగలేదు.

**వగరపాలక సంస్థ అయితేనే..** పురపాలక సంఘంగా ఎన్నికలు నిర్వహిస్తే సహకరించేది లేదని కొన్ని గ్రామాల నుంచి ఇప్పుడు కూడా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. నగరపాలక సంస్థ హోదాతో ఎన్నికలు నిర్వహిస్తే సహకరిస్తామని కొందరు ఆదివారం జరిగిన సమావేశంలో మంత్రి పి.నారాయణ, ఎమ్మెల్యే రామాంజనేయులు వద్ద స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో విలీన గ్రామాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సమష్టి నిర్ణయంతో ముందుకెళ్లాలని మంత్రి సూచించారు.

# తీరం దారి.. అవస్థల దరి..!

**ముందుకు సాగని రహదారుల నిర్మాణం**

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** జిల్లాలో సముద్ర తీర గ్రామాల ప్రజలు, బీచ్‌కు వెళ్లే పర్యాటకులతో రద్దీగా ఉండే రహదారుల నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. ముత్యాలపల్లి నుంచి పేరుపాలెంసౌత్‌లోని మోళ్లపర్రు బీచ్ వరకూ రెండు వరుసల రోడ్డు, సీతారామపురం - మెట్టురేవు వరకు రహదారి నిర్మాణానికి గతంలో రూ.28 కోట్లు మంజూరయ్యాయి. దీంతో ఏడు నెలల కిందట పనులు ప్రారంభించారు. కొంతమేర నిర్మాణం చేసి, నిలిపివేశారు.

**10 కి.మీ.** ముత్యాలపల్లి - పేరుపాలెం బీచ్ రోడ్డు
**3,000** సాధారణ రోజుల్లో వాహనాల రద్దీ
**5,000** - సెలవు రోజుల్లో
**7 కి.మీ.** - సీతారామపురం - మెట్టురేవు రహదారి
**2,000** - నిత్యం వాహనాల రద్దీ
**రూ. 28 కోట్లు** రహదారుల నిర్మాణానికి మంజూరైన నిధులు

**216 జాతీయ రహదారి నుంచి..** ముత్యాలపల్లిలోని 216 జాతీయ రహదారి నుంచి మోళ్లపర్రు బీచ్ వరకూ సుమారు పది కి.మీ. మేర ఉన్న మార్గంలో నిత్యం వేలాది మంది ప్రయాణిస్తుంటారు. మోడి, పేరునార్తు, పేరుపాలెంసౌత్, కేపీపాలెం నార్తు, కేపీపాలెంసౌత్ గ్రామాల ప్రజలు మండల కేంద్రం మొగల్తూరు, జిల్లా కేంద్రం భీమవరం వెళ్లేందుకు ఈ దారే కీలకం. దీంతోపాటు నిత్యం వేలాది మంది పర్యాటకులు బీచ్‌కు వెళ్తుంటారు. సాధారణ రోజుల్లో ఇటుగా సుమారు 3 వేల ద్విచక్ర వాహనాలు, ప్రభుత్వ సెలవులు, ఇతర ప్రత్యేక రోజుల్లో అయిదు వేల వరకూ ద్విచక్ర వాహనాలు ప్రయాణిస్తుంటాయి. వందల సంఖ్యలో ఆటోలు, పదుల సంఖ్యలో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ రహదారిని పేరుపాలెంనార్తు నుంచి మోళ్లపర్రు కూడలి వరకూ నిర్మించారు. మిగిలిన నిర్మాణ పనులు చేయడం లేదు. ఇప్పటికే ధ్వంసమైన ఈ రహదారిపై ప్రయాణించే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

ముత్యాలపల్లి - పేరుపాలెం గ్రామాల మధ్య ధ్వంసమైన రహదారి

**సీతారామపురం-మెట్టురేవు వరకూ**

నరసాపురం నుంచి సముద్రతీరంలోని తూర్పుతాళ్లు, చామకూరిపాలెం, పసలదీవి, కేపీపాలెం, పేరుపాలెం తదితర గ్రామాలకు సీతారామపురం- పేరుపాలెం రహదారి ఆధారం. ఈ మార్గంలో సీతారామపురం నుంచి మెట్టురేవు వరకూ సుమారు 7 కి.మీ. మేర తారురోడ్డు నిర్మించాల్సి ఉంది. ఆ పనులు ప్రారంభించలేదు. ఈ దారిపై నిత్యం 2 వేలు పైబడి ద్విచక్రవాహనాలు, పదుల సంఖ్యలో ఆర్టీసీ బస్సులు, ఇతర సరకు రవాణా వాహనాలు, వందల సంఖ్యలో ఆటోలు ప్రయాణిస్తుంటాయి. రహదారి పలుచోట్ల గుంతలు ఏర్పడి ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

★ ఈ పరిస్థితిపై నరసాపురం ర.భ.శాఖ డీఈ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ముత్యాలపల్లి నుంచి పేరుపాలెంనార్తు, మోళ్లపర్రు నుంచి బీచ్ వరకు, సీతారామపురం- మెట్టురేవు వరకు రహదారి నిర్మాణం చేయాల్సి ఉందన్నారు. తొందరలోనే ఆ పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని చెప్పారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

జి.ఎస్.టి. 5% అదనం

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

(c) eenadu

# COLLECTOR'S OFFICE, KAKINADA

Ref.Coordn/(Elecs)-1/188/2024 Dt.30-09-2024

## ANNEXURE - A

## PREPARATION OF ELECTORAL ROLLS OF EAST-WEST GODAVARI GRADUATES' CONSTITUENCY OF ANDHRAPRADESH LEGISLATIVE COUNCIL

### Notice under rule 31(3) of the Registration of Electors Rules, 1960

In pursuance of rule 31(3) of t he Registration of Electors Rules, 1960 each of the Electoral Registration Officers whose particulars appear in the **FIRST SCHEDULE** below calls upon every person entitled to be registered in the electoral roll of the constituency mentioned therein to send to, or deliver at, his office on or before the **6th November 2024 (Wednesday)** at the latest an application in Form-18 appended to the Registration of Electors Rules, 1960 and reproduced in the second schedule below, for inclusion of his / her name.

(2) The applications may also be sent to the Assistant Electoral Registration Officers / Designated Officers whose particulars are shown in the First Schedule below.

**Applications can also be filed online at http://www.ceoandhra.nic.in**

As the electoral rolls for the Graduates' Constituencies are required to be prepared afresh every time before an election, all persons whose names are included in the existing electoral rolls for these Constituencies should also **submit fresh applications in the prescribed form.**

**Qualifications** - Every person who is a citizen of India, and is ordinarily resident in the constituency and has for **atleast 3 years before 1st November 2024 (i.e., qualifying date)** been either a Graduate of a University in the territory of India or in possession of an equivalent qualifica tion is eligible to be included in the electoral roll. The list of the said equivalent qualifications is available with the officers mentioned in the Fi rst Schedule below. The period of three (3) years shall be computed from the date on which the result of the qualifying degree examination was declared and published by the University or other authority concerned.

(3) The application in Form 18 **(annexed at SECOND SCHEDULE)** must be duly supported by any one of the following forms of documentary evidence in all cases:-

(a) The degree or diploma certificate in original granted by the University or Institution concerned or any copy thereof ***duly self attested and duly authenticated by any of the Additional Designated Officers, who is of the rank of :- (a) Tehsildars; (b) Principals of the Govt. Degree Colleges / Inter Colleges; (c) Principals of the Govt. Girls Degree Colleges/ Girls Inter Colleges;*** d) joint Block Development Officers of all Blocks; (e) Executive Officers (Gazetted ) of Nagar Palikas / Nagar Panchayats; (f) All the Gazetted Officers of the District concerned (g) Notary Public; or

(b) A copy of an entry in the Government record or a certificate issued to a Graduate employee by the Gazetted Head of Offices, in the pre-scribed format which is reproduced as **THIRD SCHEDULE** below, on the basis of entries in Government records in his custody or a copy of an entry in the record of the Statutory Body, Corporation or Public Undertaking specifying the degree or diploma certificate possessed by the claimant duly attested by the Head of the office concerned; **or**

(c) An attested copy of the card of registration as registered Graduate issued by the University, a certified copy of the relevant entry in the list of registered Graduates' the Roll of Advocate, the register of Medical Practitioners, the register of Chartered Accountants, the register of Engineers maintained by Institute of Engineers etc., **or**

(d) An affidavit by the claimant supported by a certificate from the Registrar of the University, or the Principal of a College affiliated to any University or from the Head of the Department of such College under whom He / She had studied, **or**

(e) The mark sheet in original granted by the university **or** Institution concerned or any copy thereof ***duly self attested and duly authenticated by the Additional Designated Officer*** provided that there is clear indication there that claimant has passed the concerned examination.

(4) The eligible persons should apply for enrolment of their names in the prescribed **Form 18** along with supported documents listed in para 3 above, as per the procedure given below :-

a) In case where the applications are sent by post to the ERO/AERO/ Designated Officer, the applicant has to enclose with his application, a copy of his degree certificate / mark sheet duly self-attested and duly authenticated by the Additional Designated Officer.

b) In cases where the applicant directly submits his application in person before the Designated Officer duly appointed for the purpose, he will produce the original degree certificate / mark sheet before the Designated Officer, who will verify the copies with the originals and return back the originals.

(5) Any application where the above procedure is not followed, will be summarily rejected by the ERO as incomplete.

(6) Applications in bulk whether submitted in person or by post, shall not be considered for inclusion by the ERO. However, the Head of the Institutions may forward the applications of all his staff together. One member of a family may also submit the Form 18 of the other members of the same family and may get the certificate verified by producing original certificates in respect of each member or submitting copies of supporti ng documents duly self-attested by the applicant and duly authenticated by the Additional Designated Officer.

(7) It should be noted that any person who makes a statement or declaration in the application which is false and which he either knows or believes to be false, or does not believe to be true will be punishable under section 31 of the Representation of People Act, 1950.

(8) Printed applications in Form 18 may be obtained from the Offices of ERO/AEROs/Designated Officers. Manuscript, typewritten, cyclostyled or privately printed forms / will also be accepted.

### FIRST SCHEDULE

**Name of the Constituency : East – West Godavari Graduates' Constituency**

**Extent : Erstwhile East Godavari and West Godavari Districts**

| Name (Sarvasree) | Designation | Office Address | Contact Telephone No. | Extent of Jurisdiction |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| **ELECTORAL REGISTRATION OFFICER** | | | | |
| **Dr. D.Thippe Naik** | District Revenue Officer, Kakinada District, Kakinada | Collector's office, Kakinada District, Kakinada | 9849903862 | East-West Godavari Graduaters' Constituency |

**ASSISTANT ELECTORAL REGISTRATION OFFICERS**

| Sl. No. | Designation | Office Address | Contact Telephone No. | Extent of Jurisdiction |
|---|---|---|---|---|
| 1 | Sub-Collector, Rampachodavaram | Sub-Collector's Office, Rampachodavaram | 9440801442 | Rampachodavaram Revenue Division |
| 2 | Revenue Divisional Officer, Kovvur | RDO's Office, Kovvur | 9491041425 | Kovvuru Revenue Division |
| 3 | Revenue Divisional Officer, Narsapuram | RDO's Office, Narsapuram | 9491041423 | Narasapuram Revenue Division |
| 4 | Revenue Divisional Officer, Rajamahendravaram | RDO's Office, Rajamahendravaram | 9849903863 | Rajamahendravaram Revenue Division |
| 5 | Revenue Divisional Officer, Eluru | RDO's Office, Eluru | 9491041424 | Eluru Revenue Division |
| 6 | Revenue Divisional Officer, Jangareddigudem | RDO's Office, Jangareddigudem | 9491041426 | Jangareddigudem Revenue Division |
| 7 | Revenue Divisional Officer, Kakinada | RDO's Office, Kakinada | 9849903864 | Kakinada Revenue Division |
| 8 | Revenue Divisional Officer, Peddapuram | RDO's Office, Peddapuram | 9849903865 | Peddapuram Revenue Division |
| 9 | Revenue Divisional Officer, Amalapuram | RDO's Office, Amalapuram | 9849903866 | Amalapuram Revenue Division |
| 10 | Revenue Divisional Officer, Ramachandrapuram | RDO's Office, Ramachandrapuram | 9618415521 | Ramachandrapuram Revenue Division |
| 11 | Revenue Divisional Officer, Bheemavaram | RDO's Office, West Godavari, Bheemavaram | 6302023578 | Bheemavaram Revenue Division |
| 12 | Tahsildar, Gollaprolu | Tahsildar's Office, Gollaprolu | 9849903880 | Gollaprolu Mandal |
| 13 | Tahsildar, Kajuluru | Tahsildar's Office, Kajuluru | 9849903877 | Kajuluru Mandal |
| 14 | Tahsildar, Kakinada Rural | Tahsildar's Office, Kakinada Rural | 9849903875 | Kakinada Rural Mandal |
| 15 | Tahsildar, Kakinada Urban | Tahsildar 's Office, Kakinada Urban | 9849903874 | Kakinada Urban Mandal |
| 16 | Tahsildar, Karapa | Tahsildar's Office, Karapa | 9849903908 | Karapa Mandal |
| 17 | Tahsildar, Kothapalli | Tahsildar's Office, Kothapalli | 9154247464 | Kothapalli Mandal |
| 18 | Tahsildar, Pedapudi | Tahsildar's Office, Pedapudi | 8008803207 | Pedapudi Mandal |
| 19 | Tahsildar, Pithapuram | Tahsildar's Office, Pithapuram | 9849903918 | Pithapuram Mandal |
| 20 | Tahsildar, Samalkota | Tahsildar's Office, Samalkota | 9849903876 | Samalkota Mandal |
| 21 | Tahsildar, Thallarevu | Tahsildar's Office, Thallarevu | 9849903878 | Thallarevu Mandal |
| 22 | Tahsildar, Gandepalli | Tahsildar's Office, Gandepalli | 9849903884 | Gandepalli Mandal |
| 23 | Tahsildar, Jaggampeta | Tahsildar's Office, Jaggampeta | 9849903883 | Jaggampeta Mandal |
| 24 | Tahsildar, Kirlampudi | Tahsildar's Office, Kirlampudi | 9849903886 | Kirlampudi Mandal |
| 25 | Tahsildar, Kotananduru | Tahsildar's Office, Kotananduru | 8008803205 | Kotananduru Mandal |
| 26 | Tahsildar, Peddapuram | Tahsildar's Office, Peddapuram | 9849903881 | Peddapuram Mandal |
| 27 | Tahsildar, Prathipadu | Tahsildar's Office, Prathipadu | 9849903885 | Prathipadu Mandal |
| 28 | Tahsildar, Rowthulapudi | Tahsildar 's Office, Rowthulapudi | 9154247588 | Rowthulapudi Mandal |
| 29 | Tahsildar, Sankhavaram | Tahsildar 's Office, Sankhavaram | 9849903906 | Sankhavaram Mandal |
| 30 | Tahsildar,Thondangi | Tahsildar's Office, Thondangi | 9849903907 | Thondangi Mandal |
| 31 | Tahsildar, Tuni | Tahsildar's Office, Tuni | 9849903887 | Tuni Mandal |
| 32 | Tahsildar, Yeleswaram | Tahsildar's Office, Yeleswaram | 9849903921 | Yeleswaram Mandal |
| 33 | Tahsildar, Chagallu | Tahsildar's Office, Chagallu | 9491041471 | Chagallu Mandal |
| 34 | Tahsildar, Devarapalli | Tahsildar's Office, Devarapalli | 9491041478 | Devarapalli Mandal |
| 35 | Tahsildar, Gopalapuram | Tahsildar's Office, Gopalapuram | 9491041484 | Gopalapuram Mandal |
| 36 | Tahsildar, Kovvur | Tahsildar's Office, Kovvur | 9491041468 | Kovvur Mandal |
| 37 | Tahsildar, Nallajerla | Tahsildar's Office, Nallajerla | 9491041451 | Nallajerla Mandal |
| 38 | Tahsildar, Nidadavole | Tahsildar's Office, Nidadavole | 9491041470 | Nidadavole Mandal |
| 39 | Tahsildar, Peravali | Tahsildar's Office, Peravali | 9491041473 | Peravali Mandal |
| 40 | Tahsildar, Tallapudi | Tahsildar's Office, Tallapudi | 9491041469 | Tallapudi Mandal |
| 41 | Tahsildar, Undrajavaram | Tahsildar's Office, Undrajavaram | 9491041474 | Undrajavaram Mandal |
| 42 | Tahsildar, Anaparthi | Tahsildar's Office, Anaparthi | 9849903910 | Anaparthi Mandal |
| 43 | Tahsildar, Biccavole | Tahsildar's Office, Biccavole | 9866484845 | Biccavole Mandal |
| 44 | Tahsildar, Gokavaram | Tahsildar 's Office, Gokavaram | 8008803194 | Gokavaram Mandal |
| 45 | Tahsildar, Kadiam | Tahsildar 's Office, Kadiam | 9849903901 | Kadiam Mandal |
| 46 | Tahsildar, Korukonda | Tahsildar's Office, Korukonda | 9704429999 | Korukonda Mandal |
| 47 | Tahsildar, Rajahmundry Rural | Tahsildar's Office, Rajahmundry Rural | 9849903860 | Rajahmundry Rural Mandal |
| 48 | Tahsildar, Rajahmundry Urban | Tahsildar's Office, Rajahmundry Urban | 9849903898 | Rajahmundry Urban Mandal |
| 49 | Tahsildar, Rajanagaram | Tahsildar's Office, Rajanagaram | 9849903900 | Rajanagaram Mandal |
| 50 | Tahsildar, Rangampeta | Tahsildar 's Office, Rangampeta | 9849903882 | Rangampeta Mandal |
| 51 | Tahsildar, Seethanagaram | Tahsildar's Office, Seethanagaram | 9581113334 | Seethanagaram Mandal |
| 52 | Tahsildar, Allavaram | Tahsildar's Office, Allavaram | 9849903861 | Allavaram Mandal |
| 53 | Tahsildar, Amalapuram | Tahsildar 's Office, Amalapuram | 9849903888 | Amalapuram Mandal |
| 54 | Tahsildar, I.Polavaram | Tahsildar 's Office, I.Polavaram | 8008803203 | I.Polavaram Mandal |
| 55 | Tahsildar, Katrenikona | Tahsildar's Office, Katrenikona | 8008803199 | Katrenikona Mandal |
| 56 | Tahsildar, Malkipuram | Tahsildar 's Office, Malkipuram | 9849903892 | Malkipuram Mandal |
| 57 | Tahsildar, Mamidikuduru | Tahsildar's Office, Mamidikuduru | 8008803204 | Mamidikuduru Mandal |
| 58 | Tahsildar, Mummidivaram | Tahsildar's Office, Mummidivaram | 9849903897 | Mummidivaram Mandal |
| 59 | Tahsildar, Razole | Tahsildar 's Office, Razole | 9849903891 | Razole Mandal |
| 60 | Tahsildar, Sakhinetipalli | Tahsildar's Office, Sakhinetipalli | 9849903893 | Sakhinetipalli Mandal |
| 61 | Tahsildar, Uppalaguptam | Tahsildar's Office, Uppalaguptam | 8008803200 | Uppalaguptam Mandal |
| 62 | Tahsildar, Ainavilli | Tahsildar's Office, Ainavilli | 9849903105 | Ainavilli Mandal |
| 63 | Tahsildar, Alamuru | Tahsildar's Office, Alamuru | 9849903902 | Alamuru Mandal |
| 64 | Tahsildar, Ambajipeta | Tahsildar's Office, Ambajipeta | 9849903890 | Ambajipeta Mandal |
| 65 | Tahsildar, Atreyapuram | Tahsildar's Office, Atreyapuram | 8008803202 | Atreyapuram Mandal |
| 66 | Tahsildar, Kothapeta | Tahsilda r's Office, Kothapeta | 9849903894 | Kothapeta Mandal |
| 67 | Tahsildar, P Gannavaram | Tahsildar's Office, P.Gannavaram | 9849903896 | P.Gannavaram Mandal |
| 68 | Tahsildar, Ravulapalem | Tahsildar's Office, Ravulapalem | 9849903895 | Ravulapalem Mandal |
| 69 | Tahsildar, K. Gangavaram (Pamarru) | Tahsildar's Office, K.Gangavaram(Pamarru) | 8008803197 | K.Gangavaram Mandal |
| 70 | Tahsildar, Kapileswarapuram | Tahsildar's Office, Kapileswarapuram | 8008803196 | Kapileswarapuram Mandal |
| 71 | Tahsildar, Mandapeta | Tahsildar's Office, Mandapeta | 9849903903 | Mandapeta Mandal |
| 72 | Tahsildar, Ramachandrapuram | Tahsildar' s Office, Ramachandrapuram | 9849903904 | Ramachandrapuram Mandal |
| 73 | Tahsildar, Rayavaram | Tahsildar's Office, Rayavaram | 9849903905 | Rayavaram Mandal |
| 74 | Tahsildar, Addateegala | Tahsildar's Office, Addateegala | 8330969052 | Addateegala Mandal |
| 75 | Tahsildar, Devipatnam | Tahsildar's Office, Devipatnam | 9640588148 | Devipatnam Mandal |
| 76 | Tahsildar, Gangavaram | Tahsildar's Office, Gangavaram | 7901286817 | Gangavaram Mandal |
| 77 | Tahsildar, Maredumilli | Tahsildar's Office, Maredumilli | 9959086952 | Maredumilli Mandal |
| 78 | Tahsildar, Rajavommangi | Tahsildar's Office, Rajavommangi | 7688833328 | Rajavommangi Mandal |
| 79 | Tahsildar, Rampachodavaram | Tahsildar's Office, Rampachodavaram | 9492631832 | Rampachodavaram Mandal |
| 80 | Tahsildar, Y.Ramavaram | Tahsildar's Office, Y.Ramavaram | 6305006949 | Y.Ramavaram Mandal |
| 81 | Tahsildar, Chintoor | Tahsildar's Office, Chintoor | 9494485583 | Chintoor Mandal |
| 82 | Tahsildar, Kunavaram | Tahsildar's Office, Kunavaram | 7331179060 | Kunavaram Mandal |
| 83 | Tahsildar, VR Puram | Tahsildar 's Office, VR Puram | 7331179068 | V.R.Puram Mandal |
| 84 | Tahsildar, Yetapaka | Tahsilda r's Office, Yetapaka | 6304241316 | Yeta paka Mandal |
| 85 | Tahsildar, Akividu | Tahsilda r's Office, Akividu | 9491041467 | Akividu Mandal |
| 86 | Tahsildar, Bhimavaram | Tahsildar's Office, Bhimavaram | 9491041460 | Bhimavaram Mandal |
| 87 | Tahsildar, Ganapavaram | Tahsildar's Office, Ganapavaram | 9491041450 | Ganapavaram Mandal |
| 88 | Tahsildar, Kalla | Tahsildar's Office, Kalla | 9491041456 | Kalla Mandal |
| 89 | Tahsildar, Palakoderu | Tahsildar's Office, Palakoderu | 9491041457 | Palakoderu Mandal |
| 90 | Tahsildar, Undi | Tahsildar's Office, Undi | 9491041459 | Undi Mandal |
| 91 | Tahsildar, Veeravasaram | Tahsildar's Office, Veeravasaram | 9491041458 | Veeravasaram Mandal |
| 92 | Tahsildar, Achanta | Tahsildar's Office, Achanta | 7702279299 | Achanta Mandal |
| 93 | Tahsildar, Mogaltur | Tahsildar's Office, Mogaltur | 9491041466 | Mogaltur Mandal |
| 94 | Tahsildar, Narasapuram | Tahsilda r's Office, Narasapuram | 9491041465 | Narsapuram Mandal |
| 95 | Tahsildar, Palacole | Tahsildar's Office, Palacole | 9491041464 | Palacole Mandal |
| 96 | Tahsildar, Penugonda | Tahsildar's Office, Penugonda | 9491041472 | Penugonda Mandal |
| 97 | Tahsildar, Penumantra | Tahsildar's Off ice, Penumantra | 9491041475 | Penumantra Mandal |
| 98 | Tahsildar, Poduru | Tahsildar's Office, Poduru | 9491041462 | Poduru Mandal |
| 99 | Tahsildar, Elamanchili | Tahsilda r's Office, Elamanchili | 9491041463 | Yelamanchili Mandal |
| 100 | Tahsildar, Tadepalligudem | Tahsildar's Office, Tadepalligudem | 9491041442 | Tadepalligudem Mandal |
| 101 | Tahsildar, Tanuku | Tahsildar's Office, Tanuku | 9491041477 | Tanuku Mandal |
| 102 | Tahsildar, Attili | Tahsildar's Office, Attili | 7993948739 | Attili Mandal |
| 103 | Tahsildar, Iragavaram | Tahsildar's Office, Iragavaram | 9491041476 | Iragavaram Mandal |
| 104 | Tahsildar, Pentapadu | Tahsildar' s Office, Pentapadu | 8121341447 | Pentapadu Mandal |
| 105 | Tahsildar, Bhimadole | Tahsildar's Office, Bhimadole | 9491041441 | Bhimadole Mandal |
| 106 | Tahsildar, Denduluru | Tahsildar's Office, Denduluru | 9491041449 | Denduluru Mandal |
| 107 | Tahsildar, Eluru Rural | Tahsildar' s Office, Eluru Rural | 9491041432 | Eluru Rural Mandal |
| 108 | Tahsildar, Eluru Town | Tahsildar's Office, Eluru Town | 9491041440 | Eluru Town Mandal |
| 109 | Tahsildar, Nidamarru | Tahsildar's Office, Nidamarru | 9491041453 | Nidamarru Mandal |
| 110 | Tahsildar, Pedapadu | Tahsildar's Office, Pedapadu | 9491041444 | Pedapadu Mandal |
| 111 | Tahsildar, Pedavegi | Tahsildar's Office, Pedavegi | 9491041445 | Pedavegi Mandal |
| 112 | Tahsildar, Unguturu | Tahsildar's Office, Unguturu | 9491041448 | Unguturu Mandal |
| 113 | Tahsildar, Buttayagudem | Tahsildar's Office, Buttayagudem | 9491041482 | Buttayagudem Mandal |
| 114 | Tahsildar, Dwaraka Tirumala | Tahsildar's Office, Dwaraka Tirumala | 9491041446 | Dwaraka Tirumala Mandal |
| 115 | Tahsildar, Jangareddigudem | Tahsildar's Office, Jangareddigudem | 9491041480 | Jangareddigudem Mandal |
| 116 | Tahsildar, Jeelugumilli | Tahsildar's Office, Jeelugumilli | 9491041485 | Jeelugumilli Mandal |
| 117 | Tahsildar, Kamavarapukota | Tahsildar's Office, Kamavarapukota | 9491041455 | Kamavarapukota Mandal |
| 118 | Tahsildar, Koyyalagudem | Tahsildar's Office, Koyyalagudem | 9491041481 | Koyyalagudem Mandal |
| 119 | Tahsildar, Kukunoor | Tahsildar's Office, Kukunoor | 9492362623 | Kukunoor Mandal |
| 120 | Tahsildar, Polavaram | Tahsildar's Office, Polavaram | 9491041483 | Polavaram Mandal |
| 121 | Tahsildar, T.Narsapuram | Tahsilda r's Office, T.Narsapuram | 9491041454 | T. Narsapuram Mandal |
| 122 | Tahsildar, Velairpadu | Tahsildar's Office, Velairpadu | 9492360603 | Velairpadu Mandal |
| 123 | Tahsildar, Chintalapudi | Tahsildar's Office, Chintalapudi | 9491041443 | Chintalapudi Mandal |
| 124 | Tahsildar, Lingampalem | Tahsildar's Office, Lingampalem | 9491041452 | Lingampalem Mandal |

**DESIGNATED OFFICERS**

I) (i) Revenue Divisional Officer, Chinturu of Alluri Seetharamaraju District, (ii) Revenue Divisional Officer, Kothapeta of Dr.B.R.Ambedkar Konaseema District & (iii) Revenue Divisional Officer, Tadepalligudem of West Godavari District.,

II) All Muncipal Commissioners of Corporations, Municipalities and Nagar Panchayats of Erst-while East and West Godavari Districts.

III) All Mandal Parishad Development Officers of Erst-while East and West Godavari Districts.

IV) All Mandal Educational Officers of Erst-while East and West Godavari Districts and all Deputy Inspector of Schools of Erst-while East and West Godavari Districts

### SECOND SCHEDULE

**FORM-18** నమూనా–18

(See Rule 31) (31వ నియమం చూడండి)

**ELECTION COMMISSION OF INDIA** భారత ఎన్నికల సంఘం

Claim for inclusion of name in the Electoral roll for a Graduates' Constituency

పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల జాబితాలో పేరు నమోదు కొరకు దరఖాస్తు

To

**The Electoral Registration Officer,** (Graduates) Constituency

ఓటరు నమోదు అధికారి గారికి.....(పట్టభద్రుల) నియోజకవర్గం

SPACE FOR PASTING ONE RECENT UNSIGNED PASSPORT SIZE PHOTOGRAPH SIZE (4.5 CM x 3.5 CM) SHOWING FRONTAL VIEW OF FULL FACE WITH THIS BOX
పూర్తి ముఖము కనిపించే విధంగా (4.5 సెం.మీ. x 3.5 సెం.మీ.) ఉండేల ఫొటోగ్రాఫ్ సైజు ఫొటో ఒకటిని అతికించండి.

Sir,

I request that my name be registered in the electoral roll for the above (Graduates) Constituency

నా పేరును.....

(పట్టభద్రుల) నియోజకవర్గం ఓటర్ల జాబితాలో నమోదు చేయవలసినదిగా కోరుచున్నాను.

1. The particulars are: / వివరాలు:-

Full Name
పూర్తి పేరు

Father's/Mother's/Husband's Name (in full)
తండ్రి/తల్లి/భర్త పేరు (పూర్తిగా)

Qualification అర్హత..... Sex

Occupation వృత్తి..... లింగం.....

House address (Place of ordinary residence) ఇంటి చిరునామా (సాధారణ నివాస ప్రదేశం)

| | |
|---|---|
| House/Building/Apartment No. గృహం/భవనం/అపార్ట్‌మెంట్ నెంబరు: | Street/Mohalla వీధి/ముహల్లా |
| Town/Village పట్టణం/గ్రామం | Post Office పోస్టాఫీసు |
| Police Station/Tahsil/Taluqa/Mouza పోలీసు స్టేషను/తహశీల్/తాలూకా/మౌజా | |
| District జిల్లా | State రాష్ట్రం |

Age వయసు..... Years సంవత్సరాలు Months నెలలు Date of Birth పుట్టినతేది D D / M M / Y Y Y Y

Disability (if any): (Tick appropriate box) (Optional Field) వైకల్యం (ఉంటే): (సముచిత గడిని టిక్ చేయండి) (ఐచ్ఛిక అంశం)

☐ Visual impairment దృష్టిలోపం ☐ Speech & Hearing Disability మూగ & చెవిటి వైకల్యం ☐ Locomotar Disability లోకో మోటార్ వైకల్యం ☐ Other ఇతరములు

Whether registered as an elector for any assembly constituency.....

If yes, the mention the following

ఏ శాసనసభ నియోజకవర్గంలోనైనా ఓటరుగా నమోదు చేయబడినారా అవును అయితే ఈ క్రింది వాటిని తెలపండి.....

(a) Number and Name of the Assembly Constituency .....

(ఎ) శాసనసభ నియోజకవర్గం నెంబరు మరియు పేరు

(b) Part/Polling Station No. (if known) .....

(బి) భాగం/పోలింగు స్టేషను నెం. (తెలిస్తే)

(c) Date of Birth D D / M M / Y Y Y Y

(సి) పుట్టిన తేది

(d) EPIC Number (if any) .....

(డి) ఓటరు ఫొటో గుర్తింపు కార్డు నెంబరు (ఏదైనా)

Aadhaar Details (Please tick the appropriate box)

ఆధార్ వివరాలు (దయచేసి తగిన గడిని టిక్ చేయండి)

(a) (ఎ) ☐ Aadhaar Number ఆధార్ సంఖ్య or

(b) (బి) ☐ I am not able to furnish my Aadhaar Number because i don't have Aadhaar Number
నాకు ఆధార్ సంఖ్య లేనందున నా ఆధార్ సంఖ్యను సమకూర్చలేకపోతున్నాను

Contact Number: సంప్రదింపు ఫోన్ నెంబరు

Mobile NO. (optional) (1) మొబైల్.....

Landline (2) ల్యాండ్ లైన్.....

Email Id (if any) ఇ-మెయిల్ ఐడి (ఏదైనా).....

2. *I am a Graduate of the..... University having passed the Degree/Diploma Examination in the year.....

నేను.....సంవత్సరంలో డిగ్రీ/డిప్లొమా పరీక్షలో ఉత్తీర్ణత సాధించినందున..... విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడనైతిని.

OR/లేదా

* I am in possession of a Diploma/Certificate in..... which is qualification equivalent to that of a Graduate University in India having passed the Examination for the Diploma/Certificate in the year.....

నేను భారతదేశంలో విశ్వవిద్యాలయపు ఒక గ్రాడ్యుయేట్ అర్హతకు సమానమైన..... డిప్లొమా/సర్టిఫికెట్‌ను కలిగివున్నాను ..... సంవత్సరంలో జరిగిన పరీక్షలో ఉత్తీర్ణుడనైతిని.

3. In support of my claim as being a Graduate in possession of the above Dioploma/Certificate. I submit herewith.....

పట్టభద్రునిగా ఉండుటం/ పై డిప్లొమా/ సర్టిఫికెట్‌ను కలిగి ఉన్ననే నా క్లయింటుకు మద్దతుగా ఈ క్రింది వాటిని సమర్పిస్తున్నాను.

4. ** My Name has not been included in the electoral roll for this or any other Graduates' Constituency
నా పేరు ఈ పట్టభద్రుల నియోజకవర్గం లేదా మరే ఇతర పట్టభద్రుల నియోజకవర్గంలో చేర్చబడియుండలేదు

OR/లేదా

**My name has been included in the electoral roll for the..... Graduate's Constituency under the address given below and i request that it be deleted from that roll:-

ఈ క్రింద పేర్కొన్న చిరునామాలోని..... పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ల జాబితాలో నా పేరు నమోదయింది అందువల్ల ఆ జాబితా నుండి తొలగించబడినదిగా కోరుచున్నాను.

5. I declare that i am a citizen of India and that all the particulars given above are true to the best of my knowledge and belief
నేను భారతదేశ పౌరుడినని మరియు పైన తెలిపిన వివరాలు నాకు తెలిసినంత వరకు నా విశ్వాసం మేరకు వాస్తవమని ధ్రువీకరిస్తున్నాను.

Place.....
స్థలము

Date.....
తేది

**Signature of Claimant**
క్లెయిందారుని సంతకం

(మిగతా 8వ పేజీలో)

(c) eenadu

## నేలకొరిగినా నిలదొక్కుకుని..

అత్తిలి ఆర్టీసీ బస్టాండు ఆవరణలోని కానుగచెట్టు రెండేళ్ల కిందట ఈదురుగాలులకు నేలకొరిగింది. దానిని తొలగించకుండా అలాగే వదిలేయడంతో కాలానుగుణంగా మళ్లీ చిగురించి, చెట్టుగా ఎదుగుతోంది. –ఈనాడు, అత్తిలి

## నేటితో ముగియనున్న ఈ-పంట నమోదు గడువు

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** ఈ-పంట నమోదు గడువు సోమవారంతో ముగియనుందని జిల్లా వ్యవసాయాధికారి జడ్. వెంకటేశ్వరరావు తెలిపారు. రామన్నపాలెంలో ఆదివారం పర్యటించి వరి చేలను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. వరిలో ఇటీవల వ్యాపిస్తున్న ఆకు ఎండు తెగుల నివారణకు తీసుకోవాల్సిన సస్యరక్షణపై అవగాహన కల్పించారు. ఇప్పటి వరకు సాగు వివరాలు నమోదు చేయించుకోని రైతులు నేడు తప్పనిసరిగా ఈ-పంటలో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట ఏవో అబ్దుల్ రహీం, ఆర్బీకే బాధ్యురాలు బి.కావ్య, పెన్మత్స సుబ్బరాజు, రాయపరాజు, వీఆర్ఏలు ఉన్నారు.



రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు

## ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధన

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** కళాశాల విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ విద్యా బోధన చేయాలని ఇంటర్మీడియట్ ప్రాంతీయాధికారి చంద్రశేఖర్ సూచించారు. పేరుపాలెంబీచ్‌లో ప్రైవేట్ జూనియర్ కళాశాలల యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఆ సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు ఘంటశాల బ్రహ్మాజీ అధ్యక్షత వహించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. చేసే పనిలో శ్రద్ధ, నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలన్నారు. సమావేశంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ప్రభాకర్, సంఘ కార్యదర్శి వీపీ స్వామి, కోశాధికారి అవినాశ్, జి.సత్యనారాయణ, సుధీర్‌కుమార్‌రాజు, నాగబాబు, హుస్సేన్, మారుతి, నాని తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్ఐవో చంద్రశేఖర్

## వ్యాపారులు చెప్పిందే ధర!

దెందులూరు, ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే

ఒకే దేశం ఒకే మార్కెట్ అమలులో భాగంగా కేంద్రం ప్రవేశపెట్టిన ఈనామ్ (ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్) క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదు.

**అమలుకు నోచుకోని ఈనామ్**

రైతులు మార్కెట్ యార్డులకు తీసుకొచ్చిన పంటలకు గిట్టుబాటు ధర లభించేలా, వ్యాపారులు దేశంలో ఎక్కడి నుంచైనా ఆన్‌లైన్ బిడ్డింగ్ వేసేలా ఈనామ్‌ను కేంద్ర ప్రభుత్వం 2016లో అమల్లోకి తీసుకొచ్చింది. రాష్ట్ర స్థాయిలో 33 వ్యవసాయ మార్కెట్లను.. ఉమ్మడి పశ్చిమ జిల్లాలో ఏలూరు, దెందులూరు వ్యవసాయ మార్కెట్లను ఇందుకు ఎంపిక చేశారు. ఇక్కడి నుంచి నిమ్మకాయలను దేశంలోని పశ్చిమబెంగాల్, దిల్లీ, బిహార్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటారు. ఏలూరు యార్డు నుంచి ఏడాదికి సుమారు 1500 నుంచి 2 వేల లారీలు, దెందులూరు యార్డు నుంచి 500 లారీల నిమ్మకాయలు ఎగుమతి అవుతాయి. వీటి ద్వారా మార్కెట్ కమిటీలకు ఏటా రూ.కోట్లలో ఆదాయం లభిస్తోంది.

**అన్నీ నిరుయోగం**

ఈనామ్ అమలుకు ఏలూరు, దెందులూరు మార్కెట్ కమిటీల్లో ఆన్‌లైన్ బిడ్డింగ్ ధరలు ప్రదర్శించేందుకు ఎలక్ట్రానిక్ బోర్డులు ఏర్పాటు చేశారు. నాలుగేళ్లుగా ఇవి పనిచేయడం లేదు. ఈనామ్ అమలుకు కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఆపరేటర్లను నియమించారు. కంప్యూటర్లు చాలా వరకు నిరుపయోగంగా ఉన్నాయి. ఈ విషయమై మార్కెటింగ్ శాఖ ఏడీ మహేంద్ర నాథ్ మాట్లాడుతూ ఎక్కడా ఈనామ్ అమలు కావడం లేదని తెలిపారు.

| మార్కెట్ కమిటీ | దెందులూరు | ఏలూరు |
|---|---|---|
| ఆదాయం రూ.కోట్లు | 5.00 | 2.70 |
| రైతులు | 1,000 | 2,000 |
| వ్యాపారులు | 50 | 150 |



దెందులూరు మార్కెట్ యార్డు వద్ద నాలుగేళ్లుగా పనిచేయని ఆన్‌లైన్ డిస్‌ప్లే బోర్డు

**అంతా వారి కనుసన్నల్లో..**

రైతులు మార్కెట్ యార్డులకు తీసుకొచ్చే నిమ్మకాయల క్రయవిక్రయాలు నేటికీ వ్యాపారుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయి. వారు చెప్పిందే ధర. అంతకు మించి ఎక్కువ పెట్టేందుకు వ్యాపారులు ఎవరూ ముందుకు రారు. యార్డుల్లో నేటికీ పాత పద్ధతుల్లోనే వేలం పాటలు నిర్వహిస్తున్నారు. పాటలు పూర్తయ్యాక మార్కెట్ కమిటీ సిబ్బంది కంప్యూటర్లలో అప్‌లోడ్ చేస్తున్నారు. దీంతో నిమ్మకాయల క్రయవిక్రయాలు వ్యాపారులకే పరిమితమవుతున్నాయి. అదే ఈనామ్ అమలు జరిగితే దేశంలోని వ్యాపారులంతా ఆన్‌లైన్లో బిడ్డింగ్ వేస్తారు. రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది. నిమ్మకాయలు కొనుగోలు చేసిన వ్యాపారి ఒక శాతం యూజర్ ఛార్జీలుగా మార్కెట్ కమిటీలకు చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ బిడ్డింగ్‌తో రైతులకు మంచి ధర లభించడంతో పాటు మార్కెట్ కమిటీలకు మంచి ఆదాయం లభిస్తుంది.

నిమ్మకాయలు సంచుల్లో నింపుతున్న కూలీలు

## వస్తూ వస్తూ అన్నీ తెచ్చుకున్నారు!

**ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే:** విద్యుత్తు శాఖలో ఇటీవల బదిలీ అయిన ఓ అధికారి తాను అప్పటివరకు పనిచేసిన కార్యాలయంలోని తన ఛాంబర్లో ఉన్న కుర్చీ, టేబుల్, ఏసీని బదిలీ అయిన చోటుకు తెచ్చుకున్నారు. అక్కడికి వచ్చిన మరో అధికారికి కుర్చీ, టేబుల్ లేకపోవడంతో ఆయన అవాక్కయ్యారు. కింది స్థాయి అధికారులు, సిబ్బంది అప్పటికప్పుడు హడావుడిగా కుర్చీ, టేబుల్ ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆకివీడులో పని చేస్తున్న ఓ ఏడీఈని ఏలూరు రూరల్‌కు బదిలీ చేశారు. ఆయన రెండు రోజుల కిందట ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. ఆకివీడు నుంచి వచ్చేటప్పుడు సామాన్లు తన వెంట తెచ్చుకున్నారు. ఈ విషయం ఆనోటా ఈనోటా అందరికీ తెలిసి ఉమ్మడి జిల్లా విద్యుత్తు శాఖలో చర్చనీయాంశమైంది.

## ఒకటి నుంచి గాంధీ జయంతి ఉత్సవాలు

**ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే:** ఏపీ గాంధీ స్మారక నిధి, సర్వోదయ మండలి సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబరు ఒకటి నుంచి మహాత్మా గాంధీ స్మారక ఉత్సవాలు నిర్వహించనున్నట్లు సర్వోదయ మండలి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబరు ఒకటిన భీమవరంలోని క్విట్ ఇండియా స్తూపం వద్ద అహింస ప్రతిజ్ఞ, శాంతి ప్రదర్శన, సేవా తత్పరులకు గాంధీ స్మారక పురస్కారాలు, ఉమ్మడి జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. 2న పెదనిండ్రకొలనులోని గాంధీ భవనంలో మహాత్ముడి విగ్రహానికి క్షీరాభిషేకం, సర్వమత ప్రార్థనలు, శాంతిసేన ప్రదర్శన, గాంధేయవాదులకు పురస్కారాలు, విద్యార్థులకు బాపూజీ ఉత్తమ పురస్కారాలు అందజేస్తామని తెలిపారు. చాగల్లు మండలం మల్లవరంలోని గాంధీ స్మారక కేంద్రంలో గాంధీ గీత్ కార్యక్రమం, దాతలకు గాంధీ స్మారక పురస్కారాలు, విద్యార్థులకు గాంధీ స్ఫూర్తి పురస్కారాలు, స్వచ్ఛభారత్ ప్రదర్శన, శాంతి ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు వివరించారు.

## నేడు వీహెచ్‌పీ ఆధ్వర్యంలో నిరసన

**భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే:** శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసిన ఘటనను ఖండిస్తూ భీమవరంలోని కలెక్టరేట్ వద్ద సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు విశ్వహిందూ పరిషత్తు ప్రాంత కార్యదక్షుడు వబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు తెలిపారు. నెయ్యి కల్తీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలన్నారు. దేవాలయాలు, సనాతన ధర్మాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందన్నారు.

## జిల్లా కార్యవర్గం ఎన్నిక

**గునుపూడి, న్యూస్‌టుడే:** పశు సంవర్ధక శాఖ సహాయకుల సంఘం (ఏహెచ్ఏ) జిల్లా కార్యవర్గ ఎన్నిక భీమవరంలోని అంబేడ్కర్ భవనంలో ఆదివారం జరిగింది. కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేవీ రాజేశ్ ప్రకటించారు. అధ్యక్షుడిగా విశ్వనాథం గురు నాగదుర్గారావు, గౌరవాధ్యక్షుడిగా వై.శాంతి మనోహర్, ఉపాధ్యక్షులుగా జి.బాలాజీ, ఆర్.సత్యశ్రీ, ఎం.స్వామి, సహాయ కార్యదర్శులుగా బి.ప్రవల్లిక, వి.సురేంద్రరెడ్డి, కార్యదర్శిగా ఎం.కుమార్‌బాబు, కోశాధికారిగా కె.మాణిక్యాలరావు, సభ్యులతో సంఘం రాష్ట్ర నాయకులు ప్రమాణ స్వీకారం చేయించారు.

సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న నాయకులు

## నత్తతో పోటీ..!

జగన్నపేట వద్ద తాడిపూడి ప్రధాన కాలువ

కోతకు గురవుతున్న కాలువగట్లు

**తాడేపల్లిగూడెం మన్‌టౌన్, న్యూస్‌టుడే :** 14 మండలాల్లో లక్షలాది ఎకరాల మెట్ట భూములకు సాగు నీరు అందించడానికి సుమారు 20 ఏళ్ల కిందట తాడిపూడి కాలువ పనులు ప్రారంభించారు. దీనికి అనుసంధాన కాలువల తవ్వకాలకు సంబంధిత రైతులకు పరిహారం చాలా వరకు చెల్లించినా పనులు మాత్రం సాగడం లేదు. కాలువ ఎప్పటికి పూర్తవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. కాలువ ఇరువైపులా మట్టిని అక్రమార్కులు కాజేస్తున్నా అధికార యంత్రాంగం చోద్యం చూస్తోంది. వర్షాలకు గట్లు కుంగి కాలువలోకి జారిపోతున్నాయి.

తాడేపల్లిగూడెం గ్రామీణ మండలంలో జగన్నపేట, వెంకట్రామన్నగూడెం గ్రామాల మీదుగా ఈ కాలువ వెళుతుంది. మండలంలో 22 గ్రామాల పరిధిలోని 36 వేల ఎకరాలకు నీరు అందించాల్సి ఉంది. ముఖ్యంగా అనుసంధాన కాలువలు పూర్తి కాక పోవడంతో పొలాలకు నీరు అందడం లేదు.

"పనులు మందగమనంలో సాగుతుండటంతో అక్రమార్కులు మట్టిని తరలించుకు పోతున్నారు. దీంతో పథకం లక్ష్యం పక్కదారి పట్టింది" అని వెంకట్రామన్నగూడెం గ్రామానికి చెందిన నీలపాల గంగారావు వాపోయారు.

'ప్రభుత్వం దృష్టికి సమస్య తీసుకెళ్తాం. అక్రమార్కులపై చర్యలు తీసుకుంటాం' అని ఏఈ పసంతరావు అన్నారు.

## సోదరి జన్మదిన వేడుకలకు వచ్చి... కొల్లేరులో దూకిన బాలుడు

**కైకలూరు, న్యూస్‌టుడే:** కూతురు జన్మదినం.. పైగా ఆదివారం సెలవు దినం.. సరదాగా కుటుంబ సభ్యులతో అమ్మవారి సన్నిధిలో గడుపుదామనుకున్న ఆ కుటుంబంలో కుమారుడి ఆత్మహత్యాయత్నం తీవ్ర విషాదం నింపింది. కైకలూరు గ్రామీణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కేంద్రమైన ఏలూరుకు చెందిన ఓ వ్యక్తికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు ఓ పాఠశాలలో పదో తరగతి విద్యార్థి కాగా అదే పాఠశాలలో కుమార్తె ఎనిమిదో తరగతి చదువుతోంది. ఈ క్రమంలో తన కుమార్తె పుట్టిన రోజును నిర్వహించి దైవ దర్శనం చేసుకునేందుకు ఆదివారం ఉదయం కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి కైకలూరు మండలం కొల్లేటికోట పెద్దింట్లమ్మ అమ్మవారి దేవస్థానానికి వచ్చారు. దర్శనం అనంతరం దేవస్థాన ప్రాంగణంలో ఉండగా కుమారుడిని పదో తరగతిలో 500 మార్కులు తెచ్చుకోవాలని తండ్రి కోరారు. ఆ సమయం నుంచి బాలుడు ముభావంగా ఉన్నాడు. మధ్యాహ్నం 12.30 గంటలకు తాను ఏలూరు వెళ్తున్నానని చెప్పి స్థానిక సర్కారు కాలువపై ఉన్న పెద్దింట్లమ్మ వారధి వద్దకు చేరుకుని పాదరక్షలు విడిచి కొల్లేరు సరస్సులో దూకేశాడు. సమాచారం తెలుసుకున్న బాలుడి తల్లిదండ్రులు సర్కారు కాలువ వద్దకు వచ్చి పాదరక్షలు గుర్తించి ఆత్మహత్యా యత్నం చేసింది తమ కుమారుడే అని నిర్ధారించుకుని భోరున విలపించారు. సమాచారం తెలుసుకున్న గ్రామీణ ఠాణా ఎస్సై వి.రాంబాబు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు ఆడిగి తెలుసుకున్నారు. విషయం తెలుసుకున్న తెదేపా వడ్డి సాధికారక రాష్ట్ర కన్వీనర్ బలే ఏసురాజు స్థానిక మత్స్యకారులను అప్రమత్తం చేసి బోట్లు ఏర్పాటు చేయించారు. ఈ నేపథ్యంలో పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక సిబ్బంది కొల్లేరు నుంచి ఉప్పుటేరు పరివాహక ప్రాంతం వరకు గాలింపు చర్యలు నిర్వహించారు. అయినా గల్లంతైన బాలుడి ఆచూకీ లభించలేదు. దీనిపై బాలుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బాలుడి కోసం కొల్లేరులో గాలిస్తున్న పోలీసులు

## విద్యుదాఘాతంతో విద్యార్థి మృతి

హేమంత్ (పాత చిత్రం)

**ఆకివీడు, న్యూస్‌టుడే:** ఆకివీడులో వెంకయ్య వయ్యేరు కాలువ గట్టు సమీపాన సాయినగర్ ప్రాంతంలో వినాయక చవితి మహోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. అనంతరం సౌండ్ బాక్సుల వద్ద ఉన్న విద్యుత్తు తీగలు తగలడంతో స్థానిక యువకుడు యారాబంటి హేమంత్ (18) ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. స్థానికులు అతడిని ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. ఐటీఐ చదువుతున్న హేమంత్ సెలవులు, ఖాళీ సమయాల్లో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉండేవారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి వివరాలు సేకరించారు.


**బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)**
(కిలో 1 కి రూ.లలో)

చెనోవ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -116 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & బ్రీడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

92.7 FM Rajamahendravaram
ఈఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ॥ 5 - ఉ॥ 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ॥ 7 - ఉ॥ 11 |
| నువ్వా నేనా | ఉ॥ 11 - మ॥ 2 |
| సత్యభామ | మ॥ 2 - సా॥ 5 |
| లైట్ తీస్కో | సా॥ 5 - రా॥ 9 |
| సరదాగా కాసేపు | రా॥ 9 - రా॥ 12 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా॥ 12 - తె॥ 5 |

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 6304901226

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 91699 22299.

REAL ESTATE

PLOT FOR SALE

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం పశువుల హాస్పటల్ ఎదురుగా కాలేజ్ రోడ్డులో మార్పు దక్షిణం రోడ్డు గల 12 1/2 సెంట్లు విడిగా గాని ఏక మొత్తముగా గాని అమ్మబడును. ✆ 88851 17288, 98480 31291.

అంగారెడ్డిగూడెం చిదంబరం హాస్పటల్ రోడ్‌లో నార్త్‌ఫేసింగ్ 350 గజ, 240 గజ స్థలములు DLPO ఆఫీస్ వద్ద, రాజారావు గారి గొడౌన్ ప్రక్కన ఉత్తరం రోడ్‌గల 600 చ.గజ అమ్మకం. ✆ 63051 85286.

JOBS

హైదరాబాద్ స్టార్ హోటల్స్ మల్టీప్లెక్స్ సినిమా థియేటర్లలో బాయ్స్ & గర్ల్స్ కావలెను. రూమ్, ఫుడ్ ఇన్ పాన్ ఫ్రీ. శాలరీ: 16000-25000. Ph: 9550110629, 8466882075

VISA ఉన్న ఆయా (Age 40 సం॥ - 50 సం॥) కావలెను. అమెరికాలోని అట్లాంటలో పనిచేయుటకు బాధర బంధీలేని వారు కావలెను. 93464 41024.

హనేకృష్ణ హోండేర విజయవాడ నందు భూమ్లను / షేషంట్స్ / పంటపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, బోజనం కలదు. జీతం: 18k. ✆ 96405 28899, 98408 48899.

Hyd లో 24 గం॥ శ్రీమంతుల ఇళ్లలో పనిచేయుటకు Exp. భార్యాభర్త కపుల్స్ కా॥ భర్త, మగ షేషంట్‌కి సేవ, భార్య ఇంటి, వంటపనికి (30-40 సం॥), జీ: 28-32 వేల+ రూం ఫ్రీ. ✆ 9849053922.

క్షేత్ర హోండేర ఫైదరాబాద్ నందు భూమ్లను / షేషంట్స్ / పంటపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, బోజనం కలదు. జీతం. 18 K. ✆ 85209 80099, 85208 74499.

MARKETING/ SALES

ప్రముఖ కంపెనీలో: మార్కెటింగ్ చేయుటకు ఏజెంట్స్ కావలెను. ✆ 83282 77447, 79890 59301, 80747 59794.

FACULTY/ TEACHERS

Wanted Teachers: English-Classes (1 to 5) Salary 10K to 15K, English - Classes (6 to 8) Salary 15K to 20K, English - Classes (8 to 10) Salary 25K to 30K. We Require Experienced and Dedicated Faculty. Contact. ✆ 79811 80033, 91767 67329.

CATERING

రాయపూర్ (ఛత్తీస్‌గఢ్) ఊరులో క్లౌడ్ కిచెన్‌లో తెలుగు వెజ్ వంటలు చేయడానికి ఒక అనుభవశాలియైన కుక్ కావాలి. జీతము వంట నైపుణ్యాన్ని బట్టి. సంప్రదించండి - 9425203443

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేయకుంటున్న కైయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప ప్రకటనలద్వారా ప్రజలు ముందే ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ఫ్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే హారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.35 నైు తణుకు ఆఫీసు: 08819-224254


*(6వ పేజీ తరువాయి)*

NOTE: Any Person who makes a statement or declaration which is false and which the either knows or believes to be false or does not believe to be true is punishable under section 31 of the Representation of the People Act, 1950

గమనిక: ఎవరైనా వ్యక్తి తెలిసి లేదా అబద్ధమని విశ్వసించినా లేదా వాస్తవం కాదని నమ్మి తప్పుడు డిక్లరేషన్ లేదా ప్రకటన ఇచ్చినట్లయితే, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 లోని 31వ విభాగం క్రింద శిక్షార్హుడు

*Strike off the paragraph not applicable
వర్తించని పేరాగ్రాఫ్‌ను కొట్టివేయండి

**Strike off the inappropriate alternative
అనవసర ప్రత్యామ్నాయాన్ని కొట్టివేయండి

Intimation of action taken తీసుకున్న చర్య వివరాలు

The application in Form 18 of Shri/Smt/Kumari.....
address..... has been
శ్రీ/శ్రీమతి/కుమారి..... చిరునామా..... సమానా-18లో దాఖలు చేసిన దరఖాస్తును
(a) accepted and the name of Shri/Smt/Kumari..... has been registered
at Serial No..... in Part No.....
(ఎ) అంగీకరించి శ్రీ/శ్రీమతి/కుమారి..... పేరును..... భాగం.....
పరున..... నెంబరులో నమోదు చేయడమైనది
(b) rejected for the reason.....
(బి)..... కారణం వల్ల తిరస్కరించడమైనది

Date.....
తేది:

Electoral Registration Officer ఓటర్ల నమోదు అధికారి
(Address) (చిరునామా)

.....

.....

.....(Perforation) వరుసగా రంధ్రాలు చేయాలి.....

Receipt for Application దరఖాస్తుకు రశీదు

Received the application in Form 18 of Shri/Smt/Kumari *.....
address*.....
శ్రీ/శ్రీమతి/కుమారి..... చిరునామా.....
నుండి సమానా-18లో దాఖలు చేసిన దరఖాస్తు అందింది.

Date .....
తేది:

Electoral Registration Officer ఓటర్ల నమోదు అధికారి
(Address) (చిరునామా)

.....

.....

*To be filled in by the applicant
దరఖాస్తుదారు పూరించాలి

THIRD SCHEDULE

FORMAT

**Certificate issued to a Graduate employee by the Gazetted head of office regarding his educational qualification**

Certified on the basis of entries in Government records in my custody that Shri / Kumari / Smt. _____ (here give name in full) Son / Daughter / Wife of _____ who is employed in this office as _____ has passed _____ (Here mention the particulars of the degree / diploma examination) from _____ (Here mention the name of the University/Board) in the year _____

Place: _____
Date : _____

(Signature of Head of Office)
(To be signed by a Gazetted Officer)

SCHEDULE

| S.No. | Activities | Period/Date |
|---|---|---|
| 1 | Issued of Public Notice under Rule 31(3) of the Registration of Electors rules, 1960 | 30-09-2024 (Monday) |
| 2 | First re-publication of notice in Newspapers under Rule 31(4) of the Registration Electors Rules, 1960 | 16-10-2024 (Wednesday) |
| 3 | Second re-publication of notice in Newspapers under Rule 31(4) of the Registraion of Electors Rules, 1960 | 25-10-2024 (Friday) |
| 4 | Last date of receipt of applicccations in Form-18 or 19 as the case may be | 06-11-2024 (Wednesday) |
| 5 | Period for the preparation of manuscripts and printing of Draft Electoral Rolls | 20-11-2024 (Wednesday) |
| 6 | Draft Publication of Electoral Rolls | 23-11-2024 (Saturday) |
| 7 | Period of filing of claims and objections | 23-11-2024 (Saturday) to 09-12-2024 (Monday) |
| 8 | Date by which the claims and objections shall be disposed of and supplements be prepared and printed | 25-12-2024 (Wednesday) |
| 9 | Final publication of Electorl Rolls | 30-12-2024 (Monday) |

Sd/ Electoral Registration Officer
East-West Godavari Graduates Constituency &
District Revenue Officer, Kakinada District, Kakinada

(c) eenadu

# భీమవరం

• భీమవరం • ఉండి

## పంట కాలువ ప్రక్షాళన

ఈనాడు కథనానికే స్పందన

**భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే:** కొమరాడ పంట కాలువలో నిండుగా నీరున్నా శివారు ప్రాంతాలకు చేరని దుస్థితిపై ఈ నెల 21న 'అడుగడుగునా అవరోధాలు' శీర్షికతో 'ఈనాడు' ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. యుద్ధప్రాతిపదికన పంట కాలువ ప్రక్షాళన పనులు పూర్తి చేయించారు.

శుభ్రం చేశాక ఇలా

## నేడు పాలకమండలి సమావేశం

**ఆకివీడు, న్యూస్‌టుడే:** ఆకివీడు నగర పంచాయతీ పాలక మండలి సమావేశం సోమవారం జరుగుతుందని కమిషనర్ కృష్ణమోహన్ తెలిపారు. నగర పంచాయతీ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు.

## జ్వరాల వ్యాప్తిపై సర్వే

**మహదేవపట్నం (ఉండి), న్యూస్‌టుడే:** జ్వరాల వ్యాప్తిపై మహదేవపట్నం గ్రామంలో ఆదివారం సర్వే చేసినట్లు యండగండి పీహెచ్‌సీ వైద్యుడు బెన్నిశామ్యూల్ తెలిపారు. ఉత్తరపాలెంలో మురుగు నిలిచిన ప్రాంతాల్లో తమ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సలహాలు, సూచనలిచ్చారన్నారు. అవసర మైన వారికి మందులు పంపిణీ చేశారని తెలిపారు.

## మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

| | | | |
|---|---|---|---|
| భీమవరం పట్టణం | :80085 74471 | వీరవాసరం | :80085 74475 |
| భీమవరం మండలం | :80085 74533 | ఉండి | :80085 74526 |
| ఆకివీడు | :80085 74525 | పాలకోడేరు | :80085 74467 |
| కాళ్ల | : 80085 74474 | | |

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే**

**సమస్య:** జంక్షన్ రైల్వేస్టేషన్ కూడలిలో సీసీ రహదారి నిర్మించారు. దీనికి అంచులు కలపకపోవడంతో ప్రమాదకరంగా ఉంది. నీరు నిలిచిపోతోంది. **- ఎం.రాంబాబు, ప్రైవేటు ఉద్యోగి**

**సమస్య:** శ్రీనివాసకూడలిలో మురుగు రహదారిపై నిలిచిపోతోంది. గతంలో ఇక్కడ డ్రెయిన్ నిర్మించారు. దీనిని ఔట్‌లెట్‌కు కలపకపోవడంతో సమస్య అలాగే ఉంది. **- రాజేంద్ర, స్థానికుడు**

**సమాధానం:** ఆయా ప్రాంతాలను పరిశీలించి నిర్మాణాలను సరి చేయిస్తాం. **- పి.త్రినాథరావు, ఎంఈ**

## కాలువలో అవరోధాల తొలగింపు

స్పందనకు పందనం

**మహదేవపట్నం (ఉండి), న్యూస్‌టుడే:** మహదేవపట్నం గ్రామ పరిధి ఉత్తరపాలెం కాలనీలో మురుగు కాలువలో అవరోధాల తొలగింపు పనులను ఆదివారం చేపట్టారు. ఈ ప్రాంతంలో మురుగు సమస్యపై 'ఈనాడు- మేమున్నాం.. మీకు తోడుగా'లో ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ప్రచురితమైన వార్తలకు సర్పంచి వనిమా నాగ వెంకట సుబ్బలక్ష్మి, పంచాయతీ అధికారులు స్పందించి కచ్చా డ్రెయిన్లలో పూడికతీత పనులు చేయించారు.

## ఏచూరి, ఆర్ఎస్‌లకు నివాళి

**వీరవాసరం, న్యూస్‌టుడే:** పేదల కోసం సీతారాం ఏచూరి, రుద్ర రాజు సత్యనారాయణరాజు (ఆర్ఎస్) చేసిన ఉద్యమాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సీఐటీయూ జిల్లా నాయకులు ఎం. అంజనేయులు, డి. వరలక్ష్మిలు అన్నారు. వీరవాసరం, రాయకుదురు గ్రామాల్లో ఆదివారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్కీం వర్కర్లు ఏచూరి, ఆర్ఎస్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అంగన్‌వాడీ కొలువుల భర్తీకి దరఖాస్తులు

**భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే:** భీమవరం, వీరవాసరం మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ సహాయక కొలువుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీవో టీకేవీ లక్ష్మీకాంతం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులు అక్టోబరు 5వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు భీమవరం ప్రాజెక్టు కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు.

## కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన

**ఉండి, న్యూస్‌టుడే:** కేవీపీఎస్ ఆధ్వర్యంలో యండగండి, పాందువ్వ గ్రామాల్లో ఆదివారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆ సంఘం మండల కార్యదర్శి మాదాసు గోపి మాట్లాడుతూ ఏలూరుపాడులో ఫ్లెక్సీ తొలగింపు వ్యవహారంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అంధకారంలో జిల్లా కేంద్రం

వీధిదీపాల నిర్వహణ అస్తవ్యస్తం

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** జిల్లా కేంద్రమైన భీమవరం పట్టణంలో వీధిదీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ప్రధానమైన ప్రకాశంచౌక్, పెద్ద వంతెన, పోలీ సుబొమ్మ కూడళ్లలో సైతం వీధిదీపాల్లో ఒకటి వెలిగితే నాలుగు పనిచేయవు. రాత్రివేళ ప్రధాన రహదారి పొడవునా అంధకారం అలముకోవడంతో ప్రమాదాలు సర్వసాధారణంగా మారాయి.

భీమవరం- తాడేపల్లిగూడెం మార్గంలో రైల్వే దిగువ వంతెన ప్రాంతం నుంచి వీధి దీపాలు వెలగడం లేదు. నిత్యం రద్దీగా ఉండే ఈరహదారిలో వాహనాల లైట్ల నుంచి వచ్చే వెలుగులే రాకపోకలకు ఆధారమవుతున్నాయి.

**ఇదీ పరిస్థితి..** భీమవరంలో పీపీ రోడ్డు ఇటీవల వరకు గుంతలతో నిండి ఉండేది. రాత్రివేళ అవి కనిపించకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యేవారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చొరవతో రహదారికి మరమ్మతులు చేయించడంతో ఇబ్బందులు తొలగాయి. కానీ వీధి దీపాల సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. గత వైకాపా ప్రభుత్వ హయాం నుంచి పట్టణంలో వీధి దీపాల సమస్య ఉంది. ఎవరైనా ఫిర్యాదు చేయడానికి వెళ్తే పరికరాలు వచ్చాక మరమ్మతులు చేస్తామంటూ సిబ్బంది మాట దాటవేసేవారు. గతంలో ప్రధాన కూడళ్లలో 110, అంతర్గత వీధుల్లో 60, 20 వాట్స్ దీపాలను ఏర్పాటు చేశారు. వీటిలో చాలా వరకు మరమ్మతులకు గురవ్వడంతో స్తంభాలకు నామమాత్రంగా కనిపిస్తున్నాయి. గతంలో వీధిదీపాల నిర్వహణను ఎనర్జీ ఎఫిషియన్స్ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) చూసేది. ఆ సంస్థతో ఒప్పంద గడువు ముగిశాక ఆ బాధ్యతలను ఎవరికీ అప్పగించలేదు. అప్పటి నుంచి పురపాలక సంఘమే నిర్వహణ బాధ్యతలు చూస్తోంది. వర్షాలతో పాటు అధికారులు, సిబ్బంది విజయవాడ ముంపు ప్రాంతాల్లో విధుల్లో ఉండటంతో పనులు ఆలస్యమయ్యాయని.. వెంటనే వీధి దీపాల సమస్య పరిష్కరిస్తామని ఎంఈ త్రినాథరావు చెప్పారు.

భీమవరం రెండో పట్టణ పరిధిలో వీధిదీపాల్లో కొన్ని వెలగడంలేదు. ఈ ప్రాంతంలో ఉండి, జువ్వలపాలెం రోడ్డు కూడళ్లలో భారీ గుంతలున్నాయి. చీకట్లో గుంతలు కనిపించక వాహనదారులు గాయపడుతున్నారు.

ఊరేగింపులో కమిటీ సభ్యులు, నిర్వాహకులు

## నేత్రపర్వంగా మావుళ్లమ్మ జాతర

**భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:** భాద్రపద మాసం సందర్భంగా భీమవరం రెస్టుహౌస్ రోడ్డులో మావుళ్లమ్మ జాతరను ఆదివారం నేత్రపర్వంగా నిర్వహించారు. తూర్పుకాపు విద్యా, విజ్ఞానాభివృద్ధి సంఘం, సారికి సన్యాసిరావు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో అమ్మవారి ప్రతిమను ప్రత్యేక వాహనంపై కొలువుదీర్చి స్థానిక కోదండ రామాలయం నుంచి ప్రధాన రహదారిలో ఊరేగించారు. ట్రస్టు ఛైర్మన్, యశోద ఆసుపత్రి ఉపాధ్యక్షుడు సారికి వెంకట్రావు, సంఘం ప్రతినిధులు ముల్లి నరసింహమూర్తి, కన్నమనాయుడు, సందక ప్రకాశ్, రామకృష్ణ, సరిపిడకల రామారావు, మాజీ కౌన్సిలర్లు విజ్జురోతి రాములు, సుంకర బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## 3 నుంచి దసరా ఉత్సవాలు

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** భీమవరంలోని వాసవీమాత ఆలయంలో దసరా మహోత్సవాలను అక్టోబరు 3 నుంచి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు జూలూరి వెంకటేశ్వరరావు, కార్యదర్శి పెరుమాళ్ల శివ, వర్తక సంఘ భవనం అధ్యక్షుడు వబిలిశెట్టి వెంకటేశ్వరరావు, తటవర్తి బదరీ చెప్పారు. ఉత్సవాల కరపత్రాలను ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ఆదివారం ఆవిష్కరించారు.

**విజయీభవ యాత్ర..**

**భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే:** విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 3 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించే దసరా విజయీభవ యాత్రను భీమవరంలో నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన కరపత్రాలను మావుళ్లమ్మ కళా వేదికపై ఉత్సవ కమిటీ సభ్యుడు నరహరశెట్టి సూర్యనారాయణ, వేంకన్న ఆలయ అధ్యక్షుడు కె.వెంకట్రాజు తదితరులు ఆదివారం ఆవిష్కరించారు. 3న మావుళ్లమ్మ ఆలయం నుంచి ఈ యాత్రను ప్రారంభించనున్నట్లు కన్వీనర్ చెరుకువాడ రంగసాయి తెలిపారు.

# సమష్టి నిర్ణయాలతో సత్ఫలితాలు

**పాములపర్రు (ఉండి), న్యూస్‌టుడే:** గ్రామాభివృద్ధి విషయంలో ప్రజలంతా సమష్టిగా నిర్ణయాలు తీసుకొంటే సత్ఫలితాలు సాధించవచ్చని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వసతుల సంస్థ (ఏపీఐఐసీ) ఛైర్మన్, తెదేపా జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు అన్నారు. పాములపర్రు గణపతి, అభయాంజనేయస్వామి ఆలయాల్లో ఆయన ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. సగర సంఘం ఆధ్వర్యంలో జరిగిన అన్నసమారాధనను ప్రారంభించారు. తొలుత జనసేన, తెదేపా నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. జనసేన మండల అధ్యక్షుడు, ఎంపీటీసీ సభ్యుడు యడవల్లి వెంకటేశ్వరరావు, తెదేపా సమన్వయ కమిటీ సభ్యుడు తోట రాము తదితరులు పాల్గొన్నారు.

విస్సాకోడేరులో రామరాజును సత్కరిస్తున్న గ్రామస్థులు

**విస్సాకోడేరు, న్యూస్‌టుడే:** విస్సాకోడేరులో గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఆదివారం నిర్వహించిన అన్నసమారాధనను ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఉత్సవ కమిటీ ప్రతినిధి నడిపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేరుస్తాం

పార్టీ నాయకులతో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా జనసేన, తెదేపా నాయకులతో కొద్దిసేపు మాట్లాడారు. పురపాలక ఎన్నికలపై ఆయన స్పందిస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించిన గ్రామాలను వదిలి ఎన్నికలు నిర్వహించుకునేలా చూడాలన్నారు. పురపాలక సంఘాలకు ఎన్నికలు లేకపోతే అభివృద్ధి పనులకు సాధారణ నిధులపై ఆధారపడాల్సిందేనన్నారు. టిడ్కో లబ్ధిదారుల సొంతింటి కలను త్వరలో నెరవేర్చుతామన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు అవసరమైన చోట్ల మరమ్మతులు చేయించి లబ్ధిదారులకు గృహాలను అప్పగిస్తామన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, కూటమి పార్టీల నాయకులు మెంటే పార్థసారథి, కోళ్ల నాగేశ్వరరావు, వబిలిశెట్టి రామకృష్ణ, చెనమల్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మురుగుతో ముప్పు!

**గునుపూడి, న్యూస్‌టుడే:** భీమవరం పట్టణ పరిధి జువ్వలపాలెం, ఉండి రోడ్డుకు వెళ్లే ప్రధాన రహదారిలో రద్దీగా ఉండే కూడలిలో పెట్రోలు బంకు సమీపాన ఏర్పడిన భారీ గుంతల్లో ఇలా మురుగు నిలిచిపోతోంది. చిన్నపాటి వర్షం వచ్చినా ఈ ప్రాంతం మడుగులా మారి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇక్కడి గుంతలో స్థానిక పెట్రోలు బంకు సిబ్బంది ప్రమాద సూచికగా ఓ ప్లాస్టిక్ గొట్టాన్ని ఉంచారు.

## జీవన మార్గదర్శి భగవద్గీత

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** భగవద్గీత జీవన మార్గదర్శి అని.. దీని నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకోవచ్చని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. భగవద్గీతలో 108 శ్లోకాలను చూడకుండా అర్థంతో సహా చెప్పి ఇంటర్నేషనల్ ఎక్సలెన్సీ వరల్డ్ రికార్డ్సులో స్థానం దక్కించుకున్న భీమవరానికి చెందిన ఎనిమిదేళ్ల చిన్నారి బొలిశెట్టి చేతనను ఆయన తన కార్యాలయంలో ఆదివారం సత్కరించారు.

## 18వ అంతస్తు నుంచి దూకి తల్లీకుమార్తెల ఆత్మహత్య

**నార్సింగి న్యూస్‌టుడే:** కుమార్తెతో కలిసి తల్లి భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. హైదరాబాద్ పరిధి నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికిష్టారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. భీమవరం ప్రాంతానికి చెందిన మానస(30) తన భర్త, కూతురితో కలిసి నార్సింగి సమీపంలోని మైహోం అవతార్‌లో నివాసం ఉంటున్నారు. భర్త సాఫ్ట్ వేర్ ఉద్యోగి. ఆదివారం రాత్రి కూతురు కృషి(3)తో కలిసి భవనం 18వ అంతస్తు నుంచి కిందకు దూకి మానస ఆత్మహత్యకు పాల్పడింది. అనారోగ్య కారణాలే దీనికి కారణం కావచ్చని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. మృతురాలి సోదరునికి ఫోన్‌చేయగా తమ సోదరి వెన్నునొప్పితో కొంత కాలం నుంచి బాధపడుతున్నట్లు తెలిపారు. మృతదేహాలను ఉస్మానియా మార్చురీకి తరలించి అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు.

## వేర్వేరు ప్రాంతాల్లో చోరీలు

**ఆకివీడు, న్యూస్‌టుడే:** ఆకివీడు మండలం దుంపగడప గ్రామానికి చెందిన మద్దా శ్యాంబాబు ఆకివీడు రైల్వేస్టేషన్ రోడ్డులో బియ్యం దుకాణం నిర్వహిస్తున్నారు. ఈ నెల 26న రాత్రి ఆయన దుకాణానికి తాళం వేసి ఇంటి వెళ్లారు. 27వ తేదీ ఉదయం వచ్చి చూసేసరికి దుకాణం షట్టర్ తాళం పగులగొట్టి ఉంది. దుకాణంలో నగదు చోరీకి గురైనట్లు గుర్తించిన ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. ★ ఆకివీడులోని పాత శివాలయం వీధికి చెందిన కుంభంపాటి లక్ష్మీనరసింహం కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 24న రాత్రి తిరుమలకు వెళ్లారు. 27న ఉదయం తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంట్లో నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## తీరంలో పర్యాటకుల సందడి

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** పేరుపాలెంసౌత్, కేపీపాలెంసౌత్ సముద్ర తీరాలు ఆదివారం పర్యాటకులతో కిటకిటలాడాయి. పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చి సాయంత్రం వరకూ ఆహ్లాదంగా గడిపారు. ఇసుక తిన్నెలు, సరివి, కొబ్బరి తోటల్లో ఆటపాటలతో సందడి చేశారు.

## ఈ నీళ్లే ఆధారం..!

భీమవరం మండలంలో నాగిడిపాలెం, నాగేంద్రపురం గ్రామాలకు తాగునీరు అందించే కాలువ ఇలా నాచు, తూడు, వ్యర్థాలతో నిండిపోయి అధ్వానంగా దర్శనమిస్తోంది. కొన్నిచోట్ల తాగి పడేసిన మద్యం సీసాలు తేలియాడుతున్నాయి. ఈ కాలువలో నీటిని పంచాయతీ చెరువులోకి ఎలా నింపుతున్నారంటూ స్థానికులు ఆశ్చర్యపోతున్నారు. ఈ రెండు గ్రామాల్లో సుమారు 2,500 మంది నివసిస్తున్నారు. ఈ కాలువ వెంబడి 400 ఎకరాల ఆయకట్టు ఉంది. కాలువ ప్రక్షాళన పనులు చేయించాలని జిల్లా అధికారులు ఆదేశాలిచ్చినా క్షేత్ర స్థాయి సిబ్బంది పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. తూడు తొలగింపు పనులకు నిధులు మంజూరయ్యాయని.. త్వరలోనే కాలువ ప్రక్షాళన పనులు చేయిస్తామని జలవనరుల శాఖ ఏఈ వినయ్ తెలిపారు. పూడికతీత పనులకు ప్రతిపాదనలు తయారు చేస్తామన్నారు. **- న్యూస్‌టుడే, భీమవరం గ్రామీణ**

## ఇరుకు గదే కార్యాలయం!

**భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే:** భీమవరం మండల విద్యాశాఖ కార్యాలయం ఇది. కొన్నేళ్ల నుంచి మండల పరిషత్తు భవనంలో ఓ ఇరుకు గదిలో కొనసాగుతోంది. ఇక్కడ ఇద్దరు ఎంఈవోలు పని చేస్తున్నారు. పది మంది సీఆర్‌పీలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు వివిధ పనుల నిమిత్తం నిత్యం ఇక్కడికి వస్తుంటారు. ఈ గదిలో వెలుతురు కూడా సక్రమంగా లేదు. విలువైన దస్త్రాలు భద్రపరిచేందుకు చోటు లేదు. ఈ సమస్యపై ఎంఈవో-1 శ్రీనివాస్ స్పందిస్తూ గతంలో నిధులు మంజూరైనా స్థల సమస్య కారణంగా కార్యాలయ భవన నిర్మాణం సాధ్యం కాలేదని తెలిపారు. కొత్తగా ప్రతిపాదనలు తయారు చేసి పంపుతామని వెల్లడించారు.

## సభ్యత్వ నమోదుపై అవగాహన

**పెదఅమిరం (కాళ్ల), న్యూస్‌టుడే:** తెదేపా సభ్యత్వ నమోదుపై క్లస్టర్, యూనిట్, గ్రామ, వార్డు, బూత్ నాయకులు, కార్యకర్తలకు అవగాహన సదస్సు పెదఅమిరంలోని ఎమ్మెల్యే కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం జరిగింది. నాయకులు మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో ఉండి నియోజకవర్గాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపేలా శ్రేణులంతా సమష్టిగా కృషి చేయాలని కోరారు. తెదేపా మండల, గ్రామ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

శిబిరంలో వైద్యుడు, ఫౌండేషన్ ప్రతినిధులు

## 500 మందికి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

**పాలకోడేరు, న్యూస్‌టుడే:** కోరుకొల్లు పంచాయతీ కార్యాలయం వద్ద ఇండో, అమెరికా గ్లోబల్ ఫౌండేషన్ సౌజన్యంతో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన వైద్యులు సుమారు 500 మందికి పరీక్షలు చేసినట్లు ఫౌండేషన్ సమన్వయకర్త మంతెన యోగీంద్ర కుమార్(బాబు) తెలిపారు. కొందరికి ఫౌండేషన్ ద్వారా ఉచిత చికిత్స అందించేందుకు హైదరాబాద్ ఆసుపత్రికి సిఫార్సు చేశారు. క్యాన్సర్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆసుపత్రి సిబ్బంది గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

## 24 మంది కార్యదర్శుల బదిలీ

**వీరవాసరం, పాలకోడేరు, న్యూస్‌టుడే:** భీమవరం, ఉండి నియోజకవర్గాల పరిధిలో 24 మంది పంచాయతీ కార్యదర్శులు బదిలీ అయ్యారు. దాదాపు అన్ని కొలువులు భర్తీ కావడంతో సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయని అధికారులు పేర్కొంటున్నారు. వైకాపా అధికారంలో ఉన్నంత కాలం జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల కొరత ఏర్పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సచివాలయ కార్యదర్శులకు డీడీవో అధికారాలు ఇవ్వడంతో వారంతా గ్రేడ్- 5 పంచాయతీ కార్యదర్శులుగా పూర్తి స్థాయి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం చేపట్టిన బదిలీల ప్రక్రియ పూర్తయితే జిల్లా వ్యాప్తంగా కార్యదర్శుల కొరత తీరనుంది. అక్టోబర్ 1న పింఛన్ల పంపిణీ, స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు పూర్తయ్యాక కార్యదర్శులు బదిలీ స్థానాల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

**గ్రామాల వారీగా నియమితులైన వారి వివరాలు..**

బి. గోపీ (పాలకోడేరు), కె. సుజాత (మోగల్లు), జి. కృష్ణమోహన్ (వేండ్ర), ఏకే రామయ్య (శృంగవృక్షం) కె.వెంకట్రాజు (పెన్నాడ అగ్రహారం), కె.పవన్‌కుమార్ (విస్సాకోడేరు)చ ఎంపీఎన్ ప్రసాద్ (అయి భీమవరం), కె.రాధాకృష్ణ (కోళ్లపర్రు), టి. బాలకృష్ణ మోహన్ (సీసలి), డి.పద్మావతి (కోపల్లె), ఎ.పోలయ్య (దొడ్డనపూడి), కేవీ సుభాషిణి (చెరుకువాడ), కె. గోపాలకృష్ణ (మహదేవపట్నం), సీహెచ్ అనిల్‌కుమార్ (ఉండి), కేవీ సత్యనారాయణ (దిర్శుమర్రు), డీఎస్ పద్మాజీరావు (రాయలం), ఆర్. శ్రీనివాసరాజు (వెంప), సీహెచ్‌వీ రామలీల (గూట్లపాడు), పి. దుర్గా ప్రసాద్ (చినఅమిరం), కె.లక్ష్మి (వీరవాసరం), ఎన్‌వీకే సూర్యనారాయణరావు (రాయకుదురు), ఎన్.ఫణీంద్ర (తోలేరు), వీఎన్ కల్యాణి (మత్స్యపురి), ఎం.శ్రీనివాస్ (బొబ్బనపల్లి).

## పల్లెల ప్రగతికి గ్రహణం

నాడు- నేడు పనుల్లో భాగంగా రెండేళ్ల క్రితం వీరవాసరం ఎంఆర్‌కే జడ్పీ ఉన్నత పాఠశాల వెనుక వైపు రూ.90 వేల వ్యయంతో గేటు ఏర్పాటు చేశారు. రాజకీయ జోక్యంతో ఆక్రమణలు తొలగించకపోవడంతో అది వినియోగంలోకి రాలేదు. ఈ పాఠశాలకు దక్షిణంవైపు జాతీయ రహదారి ఉంది. తరగతులు ముగిశాక ఒక్కసారిగా విద్యార్థులు బయటకు వస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

**వీరవాసరం, న్యూస్‌టుడే:** వైకాపా ప్రభుత్వ హయాంలో పల్లె పాలన అస్తవ్యస్తంగా మారింది. చేపట్టిన అరకొర అభివృద్ధి పనులు కూడా రాజకీయ జోక్యం కారణంగా ఏళ్ల తరబడి కొలిక్కి రాలేదు. 2022లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వీరవాసరం మండలంలో వైకాపా ఓటమి పాలైంది. మండల పరిషత్తు పీఠాన్ని జనసేన సహకారంతో తెదేపా కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో మండల పరిషత్తు తీర్మానించి నిధులు కేటాయించినా స్థానిక వైకాపా నాయకులు అడ్డుపడటంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు ముందుకు సాగలేదు. 2023లో మండల కేంద్రం వీరవాసరంలో రహదారుల అభివృద్ధికి మండల పరిషత్తు సుమారు రూ. 40 లక్షలు కేటాయించింది. రాజకీయ విభేదాల కారణంగా పంచాయతీ తీర్మానాలు ఇవ్వకపోవడంతో ఆ పనులు నేటికీ పూర్తి కాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇటీవల ఆయా పనులను పూర్తి చేసేలా ఉపాధి హామీ నిధులు కేటాయించింది. దీంతో మిగిలిన ప్రాంతాల్లో అభివృద్ధి పనుల్లో కదలిక వస్తుందని ప్రజలు ఆశలు పెట్టుకున్నారు.

★ పెర్కిపాలెం - నందమూరుగరువు రహదారిలో కొబ్బరి చెట్ల వేలం ద్వారా పెర్కిపాలెం పంచాయతీకి ఏటా సుమారు రూ. 25 వేల నుంచి రూ. 30 వేల ఆదాయం సమకూరేది. అప్పటి అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో ఏడాదిన్నర నుంచి వీటికి వేలం నిర్వహించడంలేదనే ఆరోపణలు ఉన్నాయి.

★ గతంలో మండల పరిషత్తు తీర్మానాలు చేసిన పనులను వేగవంతం చేసేలా చర్యలు చేపట్టామని పంచాయతీ విస్తరణ అధికారి పి. విజయసారథి తెలిపారు. పెర్కిపాలెంలో కొబ్బరిచెట్లకు వేలం నిర్వహించేలా ఆదేశాలు జారీ చేస్తామన్నారు.

## జూదరుల అరెస్టు

**దిర్శుమర్రు (భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే:** భీమవరం మండలం దిర్శుమర్రులో జూద శిబిరంపై దాడి చేసి అయిదుగురిని అరెస్టు చేసినట్లు ఇన్‌ఛార్జి ఎస్సై వీర్రాజు ఆదివారం తెలిపారు. వారి నుంచి రూ. 21,390 నగదు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

**వీరవాసరం, న్యూస్‌టుడే:** పెర్కిపాలెంలో జూద శిబిరంపై దాడి చేసి అయిదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై కృష్ణాజీ తెలిపారు. వారి నుంచి రూ. 14,950 నగదు స్వాధీనం చేసుకున్న తెలిపారు.

**ఆరుగురిపై కేసులు..** వీరవాసరం మండలంలో పలు గ్రామాల్లో బహిరంగంగా మద్యం తాగుతున్న ఆరుగురిపై ఆదివారం కేసులు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణాజీ తెలిపారు.


**భీమవరం సినిమాలు**

**భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే**

| | |
|---|---|
| శ్రీపద్మాలయ స్క్రీన్ 1 | దేవర |
| శ్రీపద్మాలయ స్క్రీన్ 2 | సత్యం సుందరం |
| నటరాజ్ | ------ |
| కిషోర్ స్క్రీన్ 1 | మత్తువదలరా 2 |
| కిషోర్ స్క్రీన్ 2 | సరిపోదా శనివారం |
| ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 1 | దేవర |
| ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 2 | సత్యం సుందరం |
| ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 3 | ------ |
| ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 4 | ------ |
| విజయలక్ష్మి స్క్రీన్ 1 | కళింగ |

42వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
స్టేట్

# నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

## ఏచూరి జీవితం ఆదర్శనీయం

మాట్లాడుతున్న మాధవనాయుడు

**నరసాపురం, న్యూస్‌టుడే:** ప్రజా హక్కుల ఉద్యమ నేతగా ఏచూరి సీతారాం సమాజానికి విశేష సేవలందించారని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. స్థానిక అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో ఆదివారం ఏచూరి సంస్మరణ సభ నిర్వహించారు. మాధవనాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంతెన సీతారామ్, సీపీఐ రాష్ట్ర నాయకుడు నెక్కంటి సుబ్బారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్ బాలాజీ తదితరులు సీతారాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. నాయకులు శ్రీధర్, పెద్దిరాజు, రెడ్డప్పధవేజి, ఏసు, శ్రీనివాసు, బుజ్జి, పూర్ణ, త్రిమూర్తులు పాల్గొన్నారు.

## తీరంలో పర్యాటకుల సందడి

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** పేరుపాలెంసౌత్, కేపీపాలెంసౌత్ సముద్ర తీరాలు ఆదివారం పర్యాటకులతో కిటకిటలాడాయి. పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చిన సాయంత్రం వరకూ ఆహ్లాదంగా గడిపారు. పలువురు ఇసుక తిన్నెలు, సరివి, కొబ్బరి తోటల్లో ఆటపాటలతో సందడి చేశారు. మరికొందరు సముద్రస్నానం ఆచరించారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై జి.వాసు పర్యవేక్షణలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** యూటీఎఫ్ స్వర్ణోత్సవం సందర్భంగా తణుకులో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో కేపీ పాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాల్లో ఉపాధ్యాయులు వై.రవి, కె.శ్రీనివాస్‌బాబు సత్తా చాటారని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, కృష్ణమోహన్ తెలిపారు.

## ఇన్‌ఛార్జి తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ

**ఆచంట(మార్టేరు), న్యూస్‌టుడే:** మండల ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా ఎం.సోమేశ్వరరావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన భీమవరం డీటీగా విధులు నిర్వర్తిస్తూ ఇక్కడికొచ్చారు. ఆచంటలో ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా పని చేస్తున్న సంధ్యా బదిలీ కావడంతో... సోమేశ్వరరావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

**మార్టేరు, న్యూస్‌టుడే:** మాముడూరు, మార్టేరు, ఆల మూరు గ్రామాల్లో నిర్వహణ పనుల రీత్యా సోమవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు నరసాపురం ఈఈ బి.సురేశ్‌కుమార్ తెలిపారు. ఆయా గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఏఈగా సత్యనారాయణ

**పోడూరు, న్యూస్‌టుడే:** విద్యుత్తు శాఖ ఏఈగా వీపీ సత్యనారాయణ నియమితులయ్యారు. ఈయన పాలకొల్లు ఏఈగా పని చేస్తూ బదిలీపై ఇక్కడికొచ్చారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన శ్రీనివాస్ పాలకొల్లు మండలానికి బదిలీ అయ్యారు.

# మైదానాల్లేక... ఆటకు చోటివ్వక!

✷ క్రీడా స్థలాల్లేని పాఠశాలలెన్నో.. ✷ మానసికోల్లాసానికి దూరమవుతున్న పిల్లలు

న్యూస్‌టుడే – పెనుగొండ, గ్రామీణ, పాలకొల్లు ఆధ్యాత్మికం

పాఠశాలల్లో క్రీడా మైదానాల్లేక... విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. చదువుల్లో అంతర్భాగమైన క్రీడాభివృద్ధిపై పాలకులు దృష్టి సారించడం లేదు. ఫలితంగా పిల్లలకు వ్యాయామ విద్య దూరమవుతోంది. క్రీడలపై ఆసక్తి పెంచేలా రోజూ గంట సమయం కేటాయించినా... సరైన స్థలాల్లేకపోవడంతో ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదు. ప్రస్తుతమున్న చిన్నపాటి స్థలాలు ఆడుకునేందుకు వీలుగా లేవు. కొన్ని చోట్ల క్రీడా ప్రాంగణాల్లో నిర్మాణాలు చేపట్టడంతో... మైదానాలు కాస్త కుచించుకుపోతున్నాయి.

✪ పెనుగొండ మండలం సిద్ధాంతం జడ్పీ ఉన్నత పాఠశాలలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాలను నిర్వహిస్తున్నారు. సుమారు 300 మందికి పైగా విద్యాభ్యాసం చేస్తున్నారు. ఇక్కడ సరైన మైదానం లేకపోవడంతో విద్యార్థులు క్రీడలపై అనాసక్తి చూపుతున్నారు.

మైదానం లేని చెరుకువాడ జడ్పీ ఉన్నత పాఠశాల

**5 మండలాలు... 309 పాఠశాలలు...**

పెనుగొండ, పెనుమంట్ర, పోడూరు, ఆచంట, పాలకొల్లు మండలాల్లో 309 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఆట స్థలాలు లేనివే అధికం. కాసింత జాగా సైతం లేకపోవడంతో ప్రతిభావంతులు క్రీడలకు దూరమవుతున్నారు. కొన్నిచోట్ల బాస్కెట్‌బాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు సాధించి ఆయా పాఠశాలలకు గుర్తింపు తెస్తున్నారు. అలాంటి చోట క్రీడ వనరుల అభివృద్ధికి గత వైకాపా ప్రభుత్వం కనీసం చర్యలు చేపట్టలేదు. నాడు- నేడు పనులంటూ, కాలం గడిపేసింది. ఆట స్థలాల అభివృద్ధిని విస్మరించింది. రూ.వేలు వసూలు చేసే ప్రైవేట్ పాఠశాలల్లో ఒకట్రెండు చోట్ల మినహా, ఎక్కడా ఆట స్థలాలు కనిపించడం లేదు. విద్యా హక్కు చట్టం ప్రకారం ఆట స్థలాల్లేని పాఠశాలలకు అనుమతులు నిరాకరించాల్సిండగా... ఆ నిబంధన ఎక్కడా అమలు కావడం లేదు.

**మండలాలవారీగా ఇదీ పరిస్థితి**

| మండలం | పాఠశాలలు | విద్యార్థులు | మైదానాల్లేనివి |
|---|---|---|---|
| ఆచంట | 68 | 3750 | 34 |
| పెనుమంట్ర | 47 | 3295 | 12 |
| పెనుగొండ | 62 | 3824 | 48 |
| పోడూరు | 71 | 3954 | 63 |
| పాలకొల్లు | 61 | 6124 | 14 |

**బందీ అవుతున్న బాల్యం**

విద్యార్థి వికాసానికి చదువు ఎంత ముఖ్యమో ఆటల కూడా అంతే ప్రధానం. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పొందొచ్చు. విద్యార్థులను వ్యాయామానికి దూరం చేస్తుండటంతో... వారిలో చదువు తాలూకా ఒత్తిడి పెరుగుతోంది. ఫలితంగా పలు రుగ్మతలకు గురవుతున్నారు. ఆట పాటలతో సరదాగా గడపాల్సిన బాల్యం నాలుగు గోడల మధ్య బందీ అవుతోందని పలువురు నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆచంట ఎంఈవో ఎ.ఉషారాణిని వివరణ కోరగా.. క్రీడా మైదానాల్లేని పాఠశాలలను గుర్తించి ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

**10 AM to 1 PM**
**మేమున్నాం.. మీకు తోడుగా..**
నరసాపురం: 80085 74504
పాలకొల్లు: 80085 74510
ఆచంట : 91212 29087

**నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే**

**సమస్య:** సీతారాంపురం సౌత్‌లోని రామన్నపాలెం కాలువకున్న మినీలాకు వద్ద గుర్రపు డెక్క పేరుకుపోయింది. సాగునీరు ముందుకు సాగక ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు సమస్య పరిష్కరించాలి. - **ఎం.సత్యనారాయణ, స్థానిక రైతు**

**సమాధానం:** సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - **బి.మోహనకృష్ణ, ఏఈఈ, జలవనరుల శాఖ**

## చెత్త తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

**పోడూరు, మార్టేరు, న్యూస్‌టుడే:** పెనుమంట్ర, పోడూరు మండలాల్లోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు సిబ్బంది చర్యలు ప్రారంభించారు. 'ఎక్కడి చెత్తకుప్పలు అక్కడే..!' శీర్షికన ఆదివారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. వారి ఆదేశానుసారం పారిశుద్ధ్య సిబ్బంది చెత్త తొలగింపు పనులు చేపట్టారు. పండితవల్లూరులోని మార్టేరు జగన్నన్న కాలనీ వద్ద చెత్తాచెదారాలు తొలగించి ట్రాక్టరులో తరలించారు. దుర్వాసన రాకుండా బ్లీచింగ్ చల్లారు.

## చట్టాలపై అవగాహన అవసరం

**మొగల్తూరు, నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే:** విద్యార్థినులకు చట్టాలపై అవగాహన అవసరమని పదో అదనపు జిల్లా న్యాయమూర్తి, నరసాపురం న్యాయసేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ పి.విజయదుర్గ సూచించారు. మొగల్తూరులోని ఎస్సీ బాలికలు, బీసీ బాలుర, సీతారామపురంలోని మిషన్ ఆఫ్ హోప్ చిల్డ్రన్ హోంను ఆదివారం న్యాయమూర్తులు, న్యాయవాదులు సందర్శించారు. వంటగదులు, మరుగుదొడ్లు, విద్యార్థుల భోజనం, అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. మెనూ, వైద్య సేవలు తదితరాలపై ఆరా తీశారు. అదనపు సివిల్ న్యాయమూర్తి కె.శ్రీనివాస్, లీగల్ సర్వీసెస్ సభ్యుడు దానయ్య నాయుడు, దేవేంద్రఫణికర్, కరుణ, గ్రామీణ సీఐ దుర్గాప్రసాద్, ఎస్సై వాసు, పారాలీగల్ వాలంటీర్ రాంబాబు పాల్గొన్నారు.

విద్యార్థినులతో న్యాయమూర్తులు, న్యాయవాదులు

✷ పాలకొల్లు మండలం కాపవరానికి చెందిన పేదల లేఅవుట్ ఇది. మొత్తం 45 మంది లబ్ధిదారులకు నాలుగేళ్ల కిందట పట్టాలిచ్చారు. అందులో కేవలం అయిదు గృహ నిర్మాణాలే పూర్తయ్యాయి. గృహ నిర్మాణ సామగ్రి ధరలు విపరీతంగా పెరిగిపోవడం, నాటి ప్రభుత్వం కేవలం రూ.1.80 లక్షలు మాత్రమే మంజూరు చేయడంతో... పనులు చేసేందుకు లబ్ధిదారులెవరూ ముందుకురాలేదు.

# శుభ ముహూర్తం కుదిరింది!

✦ 'మన ఇల్లు - మన గౌరవం' ప్రకటనపై హర్షాతిరేకాలు ✦ ఊపందుకోనున్న ఇంటి నిర్మాణాలు

న్యూస్‌టుడే – పాలకొల్లు, గ్రామీణ

అయిదేళ్ల వైకాపా ప్రభుత్వ హయాంలో అన్ని రంగాలు కుదేలయ్యాయి. గృహ నిర్మాణ ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో... నిర్మాణాలకు లబ్ధిదారులెవరూ ముందుకురాలేదు. ఎన్డీయే అధికారంలోకి వచ్చాక పేదలకు ఉచిత ఇసుక అందిస్తామని ప్రకటించింది. ఇసుక కావాల్సిన లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే సౌలభ్యం కల్పించింది. నిరక్షరాస్యులు గ్రామ సచివాలయాల్లోనూ దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఇచ్చింది. తాజాగా ప్రభుత్వం 'మన ఇల్లు- మన గౌరవం' పేరిట అసంపూర్తి గృహ నిర్మాణాలకు ఉచితంగా ఇసుక ఇవ్వడంతో పాటు సకాలంలో బిల్లులూ మంజూరు చేస్తామని హామీ ఇవ్వడంతో లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. 70 శాతం నిర్మాణాలు పూర్తయిన లబ్ధిదారులు మిగతా 30 శాతాన్ని సైతం త్వరితం పూర్తి చేసి... వచ్చే కార్తికం, మాఘ మాసాల్లో గృహప్రవేశం చేయాలని భావిస్తున్నారు. 'ఇకపై నిర్మాణాలకు ఎప్పటికప్పుడు బిల్లులు విడుదల చేస్తాం. లబ్ధిదారులు త్వరితం ఇళ్లు నిర్మించుకోవాలి' అని గృహనిర్మాణ సంస్థ డీఈ త్రిమూర్తులు తెలిపారు.

| నియోజకవర్గ వివరాలిలా... | మంజూరైన ఇళ్లు: 2,731 | పూర్తయినవి: 605 |
|---|---|---|
| లేఅవుట్లు: 87 | | వివిధ దశల్లో ఉన్నవి: 970 |

## మార్టేరు మాజీ సర్పంచి మృతి

**మార్టేరు, న్యూస్‌టుడే:** మార్టేరు గ్రామ మాజీ సర్పంచి కోనాల వీర రాఘవ రెడ్డి(82) ఆదివారం మృతి చెందారు. ఈయనకు భార్య అనంతలక్ష్మి, ఇద్దరు కుమారైలున్నారు. రామవరెడ్డి హయాంలో గ్రామంలోని ప్రధాన మార్గాల్లో సీసీ రహదారులు, మురుగు కాలువలు నిర్మించారు. ఈయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## సత్ప్రవర్తనతో ఉన్నత శిఖరాలు

**నరసాపురం, న్యూస్‌టుడే:** విద్యార్థి దశ నుంచే జాతీయ భావం, సత్ప్రవర్తన అలవర్చుకోవాలని డీఎస్పీ మురళీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్ అన్నారు. పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన మూడ్రోజులుగా జరుగుతున్న భగత్‌సింగ్ ఫెస్ట్-2024కు ఆదివారం వారు ముఖ్య అతిథులుగా హాజరై.. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

## దారిపై గుంత.. రాకపోకలకు చింత!

నరసాపురం గ్రామీణ మండలం సీతారాంపురం సౌత్‌లోని అంజనేయస్వామి విగ్రహ సమీప వంతెన వద్ద ప్రధాన రహదారి చిద్రంగా మారింది. అడుగడుగునా గుంతలుండటంతో... చిన్నపాటి వర్షానికే నీరు నిలిచిపోతోంది. ఈ మార్గంలో పదుల సంఖ్యలోని గ్రామాల ప్రజలు, జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. అధ్వాన రహదారి కారణంగా వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారిని పరిశీలించి మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని ర.భ.శాఖ డీఈఈ జీవీఎస్ కిరణ్‌కుమార్ తెలిపారు. – **న్యూస్‌టుడే, నరసాపురం గ్రామీణ**

## రోడ్డంచు.. చెత్త నిల్వ కేంద్రం తలపించు

పాలకొల్లు - పెనుమాదం రహదారి అంచు చెత్త నిల్వ కేంద్రాన్ని తలపిస్తోంది. చెత్త సేకరణ వాహనాలు ఇళ్ల నుంచి తీసుకొస్తున్న చెత్తాచెదారాలను సైతం రోడ్డు పక్కనే పడేస్తున్నారు. ఈ మార్గంలోనే వివిధ పాఠశాలల విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. దుర్వాసన, దోమల బెడదతో వారు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు అంచున చెత్త, ఇతర వ్యర్థాలు పడేయకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.
– **న్యూస్‌టుడే, పాలకొల్లు మార్కెట్**

## పంట చేలు.. నిండా తామరాకులు

ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు నరసాపురం గ్రామీణ మండలం గొంది, చిట్టవరం, సరిపల్లి, లిఖితపూడి, కొత్త నవరసపురం, యర్రంశెట్టిపాలెం తదితర గ్రామాల్లోని పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. ఆ నీటిని నేటికీ తోలగించకపోవడంతో చేలన్నీ చెరువులను తలపిస్తూ తామరాకులతో నిండిపోయాయి.
– **న్యూస్‌టుడే, నరసాపురం గ్రామీణ**

## రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

పాలకొల్లులో బాలుడ్ని పరీక్షిస్తున్న వైద్యుడు

**నరసాపురం, న్యూస్‌టుడే:** సామాజిక సేవా కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేకల సతీశ్ అన్నారు. స్థానిక పాతబజారు సూర్య పాఠశాలలో క్లబ్ ఆధ్వర్యాన ఆదివారం గుండె వైద్యశిబిరం నిర్వహించారు. సతీశ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సుమారు 300 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షురాలు గన్నాబత్తుల సత్యవతి, బొమ్మిడి సూర్యకుమారి, ఆత్మూరి రఘు, సీహెచ్ మురళీకృష్ణ, కోట్ల రామకుమార్, వరప్రసాద్ పాల్గొన్నారు.

**పెనుమంట్ర:** పెనుమంట్ర ఆంధ్రా అసోసియేషన్ జూనియర్ కళాశాలలో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. భీమవరానికి చెందిన వైద్యులు పి.కృష్ణవైతన్య, పి.సూర్యసోమిత్ రోగులకు కంటి పరీక్షలు చేసి మందులు అందజేశారు. దీర్ఘకాలిక అనారోగ్య బాధితులకు డాక్టర్ తేతలి లేఖ యోగా, ప్రకృతి వైద్య సేవలందించారు. కళాశాల అధ్యక్షుడు డాక్టర్ గురురెడ్డి, కార్యదర్శి టి.రామారెడ్డి, ప్రధానాచార్యుడు ప్రకాశ్ తదితరులున్నారు.

**పాలకొల్లు గ్రామీణ:** ఉల్లంపర్రు సబిత కళాశాలలో ఆదివారం ప్రపంచ హృదయ దినోత్సవం నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యాన సుమారు 120 మందికి ఉచిత గుండె పరీక్షలు చేశారు. క్లబ్ అధ్యక్షుడు రావాడ సతీశ్, కార్యదర్శి జవాజి కల్యాణ్, పొతాబత్తుల సత్యనారాయణ, సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో యువకుడికి గాయాలు

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** రామన్నపాలెం పంచాయతీ పులపర్తివారితోటకు చెందిన డి.అంజి ద్విచక్ర వాహనంపై ఆదివారం రాత్రి మొగల్తూరు వచ్చారు. అల్పాహారం తీసుకొని స్వగ్రామానికి వెళ్తుండగా- ఎదురుగా వచ్చిన మరో ద్విచక్ర వాహనం ఢీకొంది. ప్రమాదంలో అంజికి తీవ్ర, మరో వాహనదారుకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై జి.వాసు ప్రమాద స్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. క్షతగాత్రులను 108 వాహనంలో నరసాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఆటోను ఢీకొన్న కారు

**మార్టేరు, న్యూస్‌టుడే:** రోడ్డు ప్రమాదంలో మహిళకు స్వల్ప గాయాలైన ఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. ఆలమూరులోని ఓ దుకాణం వద్ద నిలిచి ఉన్న ఆటోను మార్టేరు వైపు వెళ్తున్న కారు వెనుక నుంచి వేగంగా ఢీకొంది. కారులో ప్రయాణిస్తున్న మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. కారు నుంచి పొగలు రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

## చోరీకి విఫలయత్నం.. పోలీసుల ఆరా

**పెనుమంట్ర, న్యూస్‌టుడే:** పొలమూరు శివారు ప్రాంతంలో శనివారం రాత్రి ఓ మహిళ మెడలో బంగారు గొలుసు చోరీకి గుర్తుతెలియని వ్యక్తులు చేసిన విఫలయత్నంపై పోలీసులు ఆరా తీశారు. బాధితురాలి భర్తతో ఆదివారం ఫోన్‌లో మాట్లాడి వివరాలు సేకరించారు. సీసీ కెమెరాలో నిక్షిప్తమైన సమాచారాన్ని సైతం సేకరించినట్లు తెలిసింది.

# వెళ్లిరావయ్యా... గణపయ్యా!

అలంకరణలో స్వామివారు

**పెనుగొండ, న్యూస్‌టుడే:** స్థానిక జవ్వాది, కంబాలవారి వీధుల చెరువుగట్టు సమీపాన ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికి తరలించారు. వివిధ దేవతామూర్తుల వేషధారణ, శక్తి వేషాలు, యువత కేరింతల మధ్య గ్రామోత్సవం నేత్రపర్వంగా సాగింది.

**మార్టేరు:** నెగ్గిపూడి శ్రీసిద్ధి వినాయక స్వామి మహోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం అన్నసమారాధన చేశారు. నిర్వాహక కమిటీ ఆధ్వర్యాన కార్యక్రమం నిర్వహించగా.. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అన్నప్రసాదాలు స్వీకరించారు.

**పెనుమంట్ర:** జుత్తిగలోని శ్రీఉమావాసుకీ రవిసోమేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీసూర్యనారాయణమూర్తిస్వామికి ఆదివారం క్షీరాభిషేకం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించి పూజలు నిర్వహించారు.

**పెనుమంట్ర:** శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆలయాలు, మండపాలు ముస్తాబవుతున్నాయి. నెగ్గిపూడి, మార్టేరు, పొలమూరు, జుత్తిగ, వెలగలేరు, ఆలమూరు, నత్తారామేశ్వరం, మామిడూరు గ్రామాల్లోని ఆలయాలు, మండపాలను చలువ పందిళ్లు, విద్యుద్దీపాలతో అలంకరించారు.

**పెనుగొండ:** వినాయక ఉత్సవాల ముగింపు సందర్భంగా వేండ్రవారివీధిలో నాలుగు శెట్టిబలిజ సంఘాల ఆధ్వర్యాన భారీ అన్నసమారాధన నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు గిరిధర్ పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు.

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** ముత్యాలపల్లిలో వెలసిన బండి ముత్యాలమ్మ ఆలయంలో ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

## 'హిందూ ధర్మంపై వైకాపా దాడులు'

గో పూజ చేస్తున్న కిసాన్ మోర్చా నాయకులు

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** గత వైకాపా ప్రభుత్వం పథకం ప్రకారం హిందూ ధర్మం, దేవాలయాలపై దాడులకు పాల్పడిందని కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట గంగరాజు అన్నారు. స్థానిక దయాబ్దా సుపేటలోని వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కిసాన్‌మోర్చా ఆధ్వర్యాన గో ఘోష వినుగోవింద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గో పూజ చేశారు. మోర్చా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాబీ, నాగరాజు, రమేశ్, జనసేన నాయకుడు నిప్పులేటి తారక రామారావు, ఏడుకొండలు పాల్గొన్నారు.

**పాలకొల్లు ఆధ్యాత్మికం:** తిరుమలలో కల్తీ లడ్డూ తయారీకి నిరసనగా శివదేవుని చిక్కాలలో హైందవ ధర్మ సంఘం ఆధ్వర్యాన ఆదివారం ప్రదర్శన చేపట్టారు. స్థానిక శివదేవస్వామి ఆలయం, గ్రామ సంప్రోక్షణ చేశారు. ఆలయ అర్చకుడు ర్యాలి కృష్ణప్రసాద్ సిద్ధాంతి, శివాజీ, కాశీ బ్రహ్మత్వంలో శివలింగానికి క్షీరాభిషేకం చేశారు. లడ్డూ ప్రసాదం అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. సర్పంచి దిడ్ల మణిపద్మం, మాజీ సర్పంచి వడ్డే సోమచంద్రశేఖర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థినికి ఆర్థిక సాయం

**పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే:** చదువులో రాణిస్తున్న విద్యార్థిని నామన హారికకు స్థానిక యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ ఆధ్వర్యాన ఆదివారం రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. విద్యార్థిని చదువుకు తాము అండగా ఉంటామని, బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని క్లబ్ అధ్యక్షుడు జక్కంపూడి మదన్ ఆకాంక్షించారు. క్లబ్ కార్యదర్శి వేరుకొండ దుర్గాప్రసాద్, కోశాధికారి శిరిగినీడి నాగార్జున, కానూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డొచ్చేదెవరు... ఆపేదెవరు!

యథేచ్ఛగా చెరువుల ఆక్రమణ

✪ పాలకొల్లు పురపాలక కార్యాలయ సమీప బంగారుచెరువుగా పిలిచే చెరువు ఇది. దీన్ని ఆక్రమణదారులు పూడ్చుకుంటూ వెళ్లిపోతున్నారు. స్థానికంగా ఓ ఆలయం నుంచి చెరువును పూడ్చడానికి మట్టి గుట్టలు సిద్ధం చేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇదే ప్రాంతంలో కాలువలను ఆక్రమించి కొందరు నిర్మాణాలు చేపట్టారు. అయినా, అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడటం లేదు.

**పాలకొల్లు, న్యూస్‌టుడే**

పాలకొల్లు పట్టణంలో ఆక్రమణలు యథేచ్ఛగా సాగుతున్నాయి. గతంలో చిత్రాయిచెరువు, బ్యాంకు కాలనీలోని చెరువులను కొందరు ఆక్రమించేశారు. దానికితోడు మురుగు కాలువలను సైతం ఆక్రమించి తమ స్థలాల్లో కలుపుకొంటున్నారు. స్థానిక బ్రాడీపేట సమీప ప్రభుత్వ స్థలంలో ఒక మతానికి సంబంధించి భవనం నిర్మించడానికి ఇటీవల కొందరు తాత్కాలికంగా డేరాలు వేశారు. నెమ్మదిగా పిల్లర్లు వేస్తుండగా- స్థానికులు అడ్డుకొని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారు ఘటనా స్థలికి చేరుకొని డేరాలు తొలగించారు.

**ప్రధాన కాలువలు సైతం..**

పట్టణం మీదుగా ప్రవహించే నరసాపురం ప్రధాన కాలువతోపాటు దిగమర్రు, ఉల్లంపర్రు ఛానళ్లను దర్జాగా ఆక్రమించి దుకాణాలు నిర్మించుకుంటున్నారు. నరసాపురం ప్రధాన కాలువపై హోటళ్లు, మాంసం, కిరాణా దుకాణాలు వెలిశాయి. ఆయా ప్రాంతాల్లోని ఆక్రమణలు తొలగించకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'పట్టణంలో ఆక్రమణలపై దృష్టి సారించాం. అధికారులతో నిమ్మా పెంచి ఎక్కడ ఆక్రమణలున్నాయో గుర్తిస్తాం. ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేస్తాం' అని పురపాలక కమిషనర్ విజయసారథి తెలిపారు.


**SRI Y. N. COLLEGE (A)**
**Dr. C.S.RAO P.G. CENTRE (A) : NARSAPUR : W.G.Dt.**
Accredited By NAAC at "A+" Grade (4th Cycle)
Phone : 08814 - 274939, Website : www.sriyncollege.org
**ADMISSION NOTIFICATION FOR CATEGORY-(B) Seats in M.B.A. & M.C.A.-2024-25**

| Course | Intake | Category "B" Seats |
|---|---|---|
| M.B.A. | 120 | 36 |
| M.C.A. | 120 | 36 |

Applications can be obtained from the College office on all working days from 30-09-2024 onwards during 10 A.M. - 4 P.M. or can also be downloaded from the College Website. The filled in applications should be submitted at the P.G. Office, Sri Y.N. College, on or before 07-10-2024. The eligibility, admission and the fee will be as per the A.P. Govt. orders in force.

**NOTIFICATION FOR SPOT ADMISSIONS - ICET - 2024**

| Course | Vacancies |
|---|---|
| M.B.A. | 38 + 08 (EWS) = 46 |
| M.C.A. | 21 + 01 (EWS) = 22 |

Spot Admissions will be conducted for the unfilled and not joined / dropout seats in M.B.A. & M.C.A. Courses, by the college as per the guidelines issued by the A.P. State Council of Higher Education. Eligible candidates, who have not taken admission in any college so far, can attend the Institutional Spot Admissions at the P.G. Office, with the required original certificates and fee on or before 07-10-2024.

**Dr. N.CHINTA RAO,** Ph.D. Director
**Dr. C.SATYANARAYANA RAO,** MBBS., FCGP Secretary & Correspondent


(c) eenadu

## దేశీయ వస్తువులకు ప్రాధాన్యం ఇవ్వాలి

**తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే:** దేశీయంగా తయారు చేసిన వస్తువులకు ప్రాధాన్యం ఇవ్వాలని సర్దార్ వల్లభాయ్ పటేల్‌శక్తి కేంద్రం అధ్యక్షుడు నరిశే సోమేశ్వరరావు అన్నారు. పట్టణంలోని బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లో మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశీ వస్తువులకు ప్రాధాన్యం తగ్గిస్తే దేశీయంగా తయారు చేసే వస్తువులకు ఆదరణ పెరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఒక్కో మొక్క నాటాలని విజ్ఞప్తి చేశారు.

## నేటి నుంచి ధార్మిక కార్యక్రమాలు

**ఉంగుటూరు, న్యూస్‌టుడే:** తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా సోమవారం నుంచి అక్టోబరు 1వ తేదీ వరకు నియోజకవర్గవ్యాప్తంగా ధార్మిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సనాతర ధర్మం పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 30న ఆలయాల్లో దీపారాధన, అక్టోబరు 1న ఓం నమో నారాయణ మంత్ర పఠనం, 2న నగర సంకీర్తన, 3న ఆలయాల్లో భజన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

**మేమున్నాం.. మీకు తోడుగా..**
10 AM to 1 PM

| | |
|---|---|
| తాడేపల్లిగూడెం | :79950 67078 |
| పెంటపాడు | :79939 36123 |
| తణుకు గ్రామీణ | :85558 50851 |
| అత్తిలి | :91548 46774 |

### తాడేపల్లిగూడెం వన్‌టౌన్,న్యూస్‌టుడే

**సమస్య:** తాడేపల్లిగూడెం పట్టణం భీమవరం మినీబైపాస్ రోడ్డు పై చెత్త మేట వేసింది. **- విజయ్, స్థానికుడు**

**సమాధానం:** చెత్త తొలగించేలా చర్యలు చేపడతాం. **- సోమేశ్వరరావు , శానిటరీ ఇన్‌స్పెక్టర్**

**సమస్య:** సత్యవతినగర్‌లోని ఖాళీ స్థలాల్లో మురుగునీరు చేరి దోమలు విజృంభిస్తున్నాయి. **- ప్రసాద్, స్థానికుడు**

**సమాధానం:** ఖాళీ స్థలాల్లో మురుగునీరు తొలగించేలా చర్యలు చేపడతాం **- ఏసుబాబు, పురపాలక కమిషనర్**

### పెంటపాడు, న్యూస్‌టుడే

**సమస్య :** ముదునూరు శివారు అరుంధతీపేటలో పంచాయతీ ద్వారా తాగునీరు సక్రమంగా విడుదల కావడం లేదు. **- రాజు, స్థానికుడు**

**సమాధానం :** తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం. **- శోభన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి**

**సమస్య :** పెంటపాడు మండలం దర్శిపర్రు శివారు బీళ్లగుంటలో ప్రధాన రహదారి వెంబడి కొందరు మలవిసర్జనకు పాల్పడుతున్నారు. **- సత్యనారాయణ, బోడపాడు**

**సమాధానం :** బహిరంగ మలవిసర్జనకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటాం. **- రామారావు, పంచాయతీ కార్యదర్శి**

# నచ్చిన మిల్లుకే ధాన్యం..!

**రైతులకు ఎన్డీయే సర్కారు భరోసా**

**ఈ ఖరీఫ్ నుంచే అమలు**

**పెంటపాడు, న్యూస్‌టుడే:** గత వైకాపా అయిదేళ్ల పాలనలో రైతులు తాము పండించిన పంట విక్రయించడానికి పలు ఇక్కట్లు ఎదుర్కొన్నారు. రైసు మిల్లర్ల చేతిలో తీవ్రంగా నష్టపోయారు. తేమశాతం, రవాణా ఛార్జీల రూపంలో వ్యవసాయంలో నష్టమే వచ్చింది. ప్రస్తుత ఎన్డీయే సర్కారు రైతులు పడుతున్న ఇబ్బందులు తమకు నచ్చిన రైసుమిల్లుకే ధాన్యాన్ని అమ్ముకోవచ్చని ఇటీవల ప్రకటించింది.

ధాన్యం ఆరబోస్తున్న రైతులు (పాత చిత్రం)

**మంచి నిర్ణయం**

గత వైకాపా పాలనలో ధాన్యాన్ని అమ్ముకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ప్రభుత్వం సూచించిన రైసుమిల్లు వద్దకే ధాన్యాన్ని తీసుకెళ్లాల్సి వచ్చింది. అక్కడ మిల్లరు చెప్పిన ధరకే విక్రయించాం. ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వం తమకు నచ్చిన రైసు మిల్లు పంట విక్రయించుకోవచ్చని ప్రకటించడం వల్ల ఎంతో మేలు చేకూరుతుంది. **- గోపిరెడ్డి, పెంటపాడు**

గత సంవత్సరం ఖరీఫ్‌లో పడమర విప్పర్రుకు చెందిన సత్యనారాయణ అనే రైతు పండించిన ధాన్యం విక్రయానికి కోనుగోలు కేంద్రానికి వెళ్లగా అత్తిలిలోని రైసు మిల్లుకు తరలించాలని ఆన్‌లైన్ ద్వారా సూచించారు. దీంతో అత్తిలికి తరలించగా మిల్లు యజమాని ధాన్యంలో తేమ శాతం ఎక్కువ ఉంది, మద్దతు ధర ఇవ్వలేమనడంతో రైతుకు నష్టమే మిగిలింది.

గత సంవత్సరం జగన్నాథపురానికి చెందిన శ్రీనివాసరావు ధాన్యం కొనుగోలు కేంద్రానికి వెళ్తే దువ్వలోని రైసుమిల్లుకు ధాన్యాన్ని తరలించాలని సూచించారు. అంతదూరం వెళ్లలేని ఆ రైతు స్థానిక కమీషన్ దారునికి బస్తాకు రూ.25 తగ్గించి విక్రయించారు.

**త్వరలో రాయితీపై వ్యవసాయ పరికరాలు**

రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని సమీపంలోని రైస్ మిల్లుల్లో విక్రయించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. త్వరలో రైతులకు రాయితీపై టార్పలిన్లు, బరకాలు, స్ప్రేయర్లు కూడా అందించనున్నాం. ఈ ఖరీఫ్ నుంచే ధాన్యాన్ని నచ్చిన రైసుమిల్లులో విక్రయించడానికి చర్యలు తీసుకుంటాం. **- మురళీకృష్ణ, ఏడీపీ, తాడేపల్లిగూడెం డివిజన్**




## హిందూ ధర్మంపై వైకాపా దాడులు

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** గత వైకాపా ప్రభుత్వం పథకం ప్రకారం హిందూ ధర్మం, దేవాలయాలపై దాడులకు పాల్పడిందని కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట గంగరాజు అన్నారు. స్థానిక దయాక్‌దాసుపేటలోని వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కిసాన్‌మోర్చా ఆధ్వర్యాన గో ఘోష వినుగోవింద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గో పూజ చేశారు. కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దాసరి బాబి, పులపర్తి నాగరాజు, రమేశ్, జనసేన నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు నిప్పలేటి తారక రామారావు, రామారావు, ఏడుకొండలు పాల్గొన్నారు.

**పాలకొల్లు ఆధ్యాత్మికం:** తిరుమలలో కల్తీ లడ్డూ తయారీకి నిరసనగా శివదేవుని చిక్కాలలో సైందవ ధర్మ సంఘం ఆధ్వర్యాన ఆదివారం ప్రదర్శన చేపట్టారు. స్థానిక శివదేవస్వామి ఆలయం, గ్రామ సంప్రోక్షణ చేశారు. ఆలయ అర్చకుడు ర్యాలి కృష్ణప్రసాద్ సిద్ధాంతి, శివాజీ, కాశీ బ్రహ్మత్వంలో శివలింగానికి క్షీరాభిషేకం చేశారు. లడ్డూ ప్రసాదం అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు.

**మార్గం..అధ్వానం**

**తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే:** మాధవరం -కంసాలిపాలెం ఎర్రకాలువ వంతెన గతంలో వరదలకు కూలింది. స్థానికుల సహకారంతో పక్కనే తాత్కాలిక బాట వేశారు. ఇటీవల వచ్చిన వరదలకు అది కూడా కొట్టుకు పోయి అధ్వానంగా మారింది. రాళ్లు తేలి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది.

## చట్టాలపై అవగాహన అవసరం

**మొగల్తూరు, నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే:** విద్యార్థినులకు చట్టాలపై అవగాహన అవసరమని పదో అదనపు జిల్లా న్యాయమూర్తి, నరసాపురం న్యాయసేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ పి.విజయదుర్గ సూచించారు. మొగల్తూరులోని ఎస్సీ బాలికలు, బీసీ బాలుర, సీతారామపురంలోని మిషన్ ఆఫ్ హోప్ చిల్డ్రన్ హోంను న్యాయమూర్తులు, న్యాయవాదులు సందర్శించారు. వంట గదులు, మరుగుదొడ్లు, విద్యార్థుల భోజనం, అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. రోజూ అమలు చేస్తున్న మెనూ, వైద్య సేవలు తదితరాలపై ఆరా తీశారు.

## వరద బాధితులకు చేయూతనివ్వడం అభినందనీయం

**తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే:** ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు దాతలు ముందుంటారని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. వరద బాధితుల సహాయార్థం రాచర్ల గ్రామస్థులు ఆదివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొలిశెట్టిని కలిసి రూ.43 వేల విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న గ్రామాలు సైతం పెద్ద మొత్తంలో విరాళాలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు విరాళం అందజేస్తున్న రాచర్ల గ్రామస్థులు

## ఉత్సాహంగా క్రీడా పోటీలు

**తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే:** స్థానిక మహిళా కళాశాలలో ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. యూటీఎఫ్ కార్యదర్శి జయకుమార్, కళాశాల కరస్పాండెంటెంట్ వెంకట కృష్ణారావు, ఉపాధ్యాయ ఫెడరేషన్ కోశాధికారి గోపీ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**ముగిసిన షటిల్.. తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే:** ప్రజా వైద్యుడు ప్రసాద్ జయంతి పురస్కరించుకుని తాడేపల్లిగూడెంలోని సీఎల్‌వీ ప్రసాద్ ఇండోర్ స్టేడియంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న షటిల్ పోటీలు ఆదివారంతో ముగిసాయి. వివిధ విభాగాల్లో సుమారు 50 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు.

షటిల్ ఆడుతున్న ఆరిమిల్లి

ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొలిశెట్టి పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు, నాయకులు పాల్గొన్నారు.

## తెదేపా బలోపేతానికి కృషి చేయండి

**తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే :** తెదేపా బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని ఆ పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జీ అన్నారు. ఆదివారం తాడేపల్లిగూడెం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదుపై నరసాపురం పార్లమెంటు సభ్యత్వ కోఆర్డినేటర్ నాగరాజు అధ్యక్షతన నాయకులు, కార్యకర్తలకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వలవల బాబ్జీ మాట్లాడుతూ 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల లోపు ఉన్న వారికి పార్టీ సభ్యత్వం ఇవ్వాలన్నారు. గొర్రెల శ్రీధర్, కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, వట్నాల రాంపండు, పరిమి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల ప్రతిభ

**తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే :** ఈ నెల 13 నుంచి 22 వరకు జరిగిన పశ్చిమగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 జిల్లా స్థాయి పోటీల్లో మహిళా జూనియర్ కళాశాలకు చెందిన 29 మంది విద్యార్థినులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ భూపతిరాజు హిమబిందు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాల్‌బ్యాడ్మింటన్, కబడ్డీ, ఫుట్‌బాల్, షటిల్, యోగా, ఖోఖో, త్రోబాల్, చెస్, అథ్లెటిక్స్ క్రీడల్లో ఎంపికైనట్లు చెప్పారు.

ఎంపికైన వారితో అధ్యాపకులు

## ఇంటింటికి ఉచిత వైద్యం

**తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే:** మంచానికే పరిమితమైన అనారోగ్య వృద్ధులకు సంచారశకటం ద్వారా ఆదివారం సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్, నిసా ఫౌండేషన్ సంయుక్తంగా ఇంటింటికి వైద్య కార్యక్రమం నిర్వహించారు. తణుకు, కె సావరం గ్రామాల్లో వైద్యులు హుస్సేన్ అహ్మద్ పర్యటించి వైద్య సేవలు అందించారు.

## 15 నాటికి సభ్యత్వాలు పూర్తి చేయాలి

**ఉంగుటూరు, న్యూస్‌టుడే:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థలో సభ్యత్వాలను అక్టోబరు 15 నాటికి పూర్తి చేయాలని సంస్థ ప్రాంతీయ ఛైర్మన్ గోపి అన్నారు. నారాయణపురంలో సంస్థ నెల వారీ సమావేశం మండల అధ్యక్షుడు రంగరాజు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. అక్టోబరులో ఉచిత వైద్య శిబిరాలు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని తీర్మానించారు.


## ప్రకటన

నా క్షయింటున్నూ, పగోజిల్లా, తణుకు పట్టణములోని Coastal Local Area Bank Ltd., rep by its Manager J.N.V. వీరబాబు S/o నాంచారయ్య గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియచేయునది ఏమనగా,

నా క్షయింటు దిగువ షెడ్యూలు ఆస్తికి కొనుగోలు నిమిత్తము లోను మంజూరు చేయుమన్నారనిన్ని, సదరు ఆస్తిని చిలికి నాగరత్నం, తణుకు అనువారు మట్టా రవిశంకర్, తణుకు అనువారికి అమ్ముచున్నారనిన్ని, సదరు ఆస్తికి సంబంధించి దస్తావేజు 158/1985 (Tanuku SRO) ఒరిజినల్ 1988 సంలో సంభవించిన వరదలలో పోయినది, సదరు ఒరిజినల్ దస్తావేజు 158/1985 షేక్ నన్నే సాహెబ్ గారికి చెందినది అయివున్నది. సదరు షేక్ నన్నే సాహెబ్ గారి అనంతరము వారి వారసులు చిలికి నాగరత్నం గారికి సదరు షెడ్యూలు ఆస్తిని క్రయము చేసియున్నారనిన్ని, చిలికి నాగరత్నం గారు దస్తావేజు 4410/1998 ద్వారా షెడ్యూలు ఆస్తిని కొనుగోలు చేసియున్నారనిన్ని, చిలికి నాగరత్నం గారు 1998 సం నుండి షెడ్యూలు ఆస్తిని పూర్తి హక్కులతో అనుభవించుచున్నారనిన్ని, సదరు ఆస్తి వారి సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో వున్నదనిన్ని,

కావున యావన్మందికి తెలియచేయునది ఏమనగా సదరు దస్తావేజు 158/1985 ఒరిజినల్ దస్తావేజు గురించి కాని, షేక్ నన్నే సాహెబ్ గారి వారసుల గురించి కాని, షెడ్యూల్ ఆస్తిపై కాని ఎవరికైనా ఏ విధమైన హక్కులు కాని / ఆక్షేపణలు కాని/ తనఖాలు కాని / ధార్జి కాని / Encumbrances కాని / attachments కాని / Court Litigation కాని / Leases కాని / Agreements కాని / మరియు ఏ ఇతర ఆక్షేపణలు వున్నచో ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలో తగిన సాక్ష్యాధారములతో ఈ క్రింద ఉదహరించిన షీడరు గారిలో సంప్రదించవలెను. తదుపరి వచ్చిన అభ్యంతరములు స్వీకరించబడవు మరియు అవి నా క్షయింటును ఏ విధము గాను బైండ్ చేయజాలవు.

**షెడ్యూలు:** పగోజిల్లా, తణుకు మున్సిపల్ ఏరియా, తణుకులోని, 19వ వార్డు డోరు నెం. 2-1 ఇంటి సమీపములో R.No. 172/2 లో గల 236 చగ ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు:

**తూర్పు:** కొమరవరం వెళ్ళే రోడ్డు, **దక్షిణం:** నాయుడు ముత్తయ్య వగైరాల భూమి, **పడమర:** అందే అంకన్న తాలూకు స్థలం, **ఉత్తరం:** ముత్యాల వెంకటరావు గారి స్థలం

ఈ హద్దుల మధ్య 236 చగ ఖాళీ నివేశన స్థలము యావత్తు ఈజుమెంటు హక్కులతో..

సం/- **ఓ.ఎన్.కృష్ణ,** M.A., M.Com., M.B.A., M.L.,
అడ్వకేట్, మందరపు వారి వీధి, Near Rly Station,
తణుకు 30-9-24 Tanuku, Cell: 98481 99440


## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**పెంటపాడు, న్యూస్‌టుడే:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పర్యవరణ పరిరక్షణ కమిటీ ఛైర్మన్, విశ్రాంత ఆంధ్రా బ్యాంకు సీనియర్ మేనేజర్ తాడే పల్లి మోహనరావు అన్నారు. ఆదివారం పెంటపాడు మండలం జట్లపాలెంలో మానవత నెలవారీ సమావేశం మోహనరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దాతలు మానవతకు అందజేసిన 1350 కొబ్బరి మొక్కలు వివిధ గ్రామాలకు పంపిణీ చేశారు. అనంతరం మోహనరావు మాట్లాడుతూ మానవత సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచి ఖండవల్లి మణిరాజు, తారాడి పాల్, ఏలూరి వీరాస్వామి, విప్పర్తి వినాయకుడు, కాకర్ల జయరాజు, పోలుమాటి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

### 'మానవత' సేవలకు సత్కారం..

**అత్తిలిగ్రామీణం, న్యూస్‌టుడే :** మానవత స్వచ్ఛంద సేవా సంస్థలో విశేష సేవలందించినందుకు అత్తిలి మానవత సభ్యుడు ఆనాల గిరిధర్‌ను సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆదివారం మానవత నెలవారీ సమావేశం అత్తిలి పెద్దవంతెన వద్ద వినాయక ఆలయం ఎన్టీఆర్ నగర్‌లో నిర్వహించారు. అత్తిలి మానవత అధ్యక్షుడు బాలకృష్ణం రాజు, గౌరవ ఛైర్మన్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సౌకర్యాలు అంతంత మాత్రం.. ప్రతిభ అనంతం

ఈత పోటీల్లో క్రీడాకారులు

**పోలీస్‌శాఖలో కొలువు సాధిస్తా**

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో క్రీడలపై ఆసక్తి పెరిగింది. రెండేళ్లుగా సాఫ్ట్ టెన్నిస్‌లో వ్యాయామోపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారు. గత ఏడాది పాఠశాల, మండల, నియోజకవర్గ స్థాయి పోటీల్లో రాణించా. ఇటీవల నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యా. పోలీస్ శాఖలో కొలువు సాధించడమే లక్ష్యం. **- వరప్రసాద్**

**ప్రత్యేక గుర్తింపు పొందుతా**

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. సాఫ్ట్ టెన్నిస్‌లో సాధన చేస్తున్నా. పాఠశాల, మండల స్థాయిలో ప్రతిభ కనబరిచా. స్కూల్ గేమ్స్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యా. రాష్ట్ర స్థాయిలో రాణించి ప్రత్యేక గుర్తింపు పొందడమే లక్ష్యం. **-అశోక్**

**మండపాక, తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే :** ఆ పాఠశాలల్లో మైదానం లేదు, క్రీడా సదుపాయాలు అంతంత మాత్రమే అయినా క్రీడాపోటీల్లో మెరుస్తున్నారు విద్యార్థులు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ప్రతిభ చాటుతున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు సంకు సూర్యనారాయణ విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నారు. ఈత, మోడరన్ పెంటాథ్లాన్, సాఫ్ట్‌టెన్నిస్ క్రీడల్లో 12 మంది రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. త్వరలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రత్యేక కనబరచి రాణిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**మెరుగైన శిక్షణతో..**

నాన్న అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యారు. మోడరన్ పెంటాథ్లాన్‌పై శిక్షణ తీసుకుని సాధన చేస్తున్నా. గత ఏడాది నిర్వహించిన పోటీల్లో రాణించా. ఇటీవల నిర్వహించిన పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యా. **-తేజా రత్నం, తొమ్మిదో తరగతి**

**జాతీయ స్థాయిలో రాణిస్తా**

వివిధ క్రీడల్లో శిక్షణ తీసుకుంటున్నా. ఈత, కబడ్డీ పోటీల్లో రాణిస్తున్నా. పాఠశాలలో సరైన మైదానం లేకపోవడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లి సాధన చేస్తున్నాం. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో రాణించాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నా. **-భార్గవ్**

## రైతులను ఆదుకోవాలి

**తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే:** జగన్నాథపురంలో నిలిచిన తాడిపూడి కాలువ పనులతో నష్టపోతున్న రైతులకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని సీపీఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామంలోని నాయకుల ఆధ్వర్యంలో గ్రామ మహాసభ నిర్వహించారు. మండల కన్వీనర్ సత్యనారాయణ, సోమరాజు పాల్గొని నినాదాలు చేశారు. అనంతరం గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా కండెల్లి విజయను ఎన్నుకున్నారు. గాదినాయుడు, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న సీపీఎం నాయకులు

**ప్రజా సమస్యలపై ఉద్యమించాలి**

**తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే:** పార్టీ సభ్యులు రాజకీయంగా ఎదగాలని సీపీఎం పట్టణ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక భాగ్యలక్ష్మి పేటలో సీపీఎం సంస్థాగత మహా సభలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమించాలని పేర్కొన్నారు. ప్రధానంగా డ్రైనేజీ, రహదారులు, తాగునీటిపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాట్నాలమ్మకు ప్రత్యేక పూజలు

**రాట్నాలకుంట (పెదవేగి), న్యూస్‌టుడే:** పెదవేగి మండలం రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. పూజా ద్రవ్యాలు, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.89,627 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.సతీష్‌కుమార్ తెలిపారు.

## సుదర్శన మహాశాంతి హోమం

**ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత దీక్షకు సంఘీభావంగా ఏలూరు జూట్‌మిల్లు సమీపంలోని ధర్మభేరి ప్రాంగణంలో జనసేన నాయకుడు నారా శేషు దంపతులు నిర్వహిస్తున్న శ్రీనివాస వైభవోత్సవాల్లో భాగంగా ఆదివారం సుదర్శన మహాశాంతి హోమం చేశారు.

## నేడు సొసైటీ మహాజన సభ

**ఉంగుటూరు, న్యూస్‌టుడే:** చేబ్రోలు విశాల సహకార సంఘం (సొసైటీ) మహాజన సభ నారాయణపురంలోని కార్యాలయంలో సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి నిర్వహించనున్నట్లు సీఈవో యర్ర శ్రీనివాస్ తెలిపారు.

## యువకుడి ఆత్మహత్య

**తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే:** తాతయ్య మృతితో యువకుడు మానసిక వేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తణుకులో చోటు చేసుకుంది. ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాలు...తణుకు పట్టణానికి చెందిన సత్యనారాయణ, దేవి దంపతులు ఎన్టీఆర్ పార్కు వెనుక మసీదు వీధిలో ఉంటున్నారు. వీరి కుమారుడు శేషాపు తేజశ్ (20) చిన్నతనం నుంచి తాడేపల్లిగూడెంలోని తాతయ్య అప్పలనాయుడు వద్దే ఉండేవారు. అప్పలనాయుడు రెండు నెలల కిందట మృతి చెందారు. తణుకులో మానసికవేదనతో బాధపడుతున్న తేజశ్ శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు.

## పెరిగిన కూరగాయల ధరలు

**బ్రహ్మానందరెడ్డి మార్కెట్ (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే:** తాడేపల్లిగూడెం పట్టణం బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లో ఆదివారం కూరగాయల ధరలు పెరిగాయి. మార్కెట్‌కు సరఫరా తగ్గడంతో కూరగాయల ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు.

| రకం | కిలో ధర.రూ.ల్లో. |
|---|---|
| బీరకాయ | 50 |
| వంకాయ నలుపు,తెలుపు | 60, 80 |
| చిక్కుళ్లు నాటు, హైబ్రీడు | 120 |
| బంగాళా దుంప | 40 |
| పచ్చిమిర్చి | 50 |
| టమాట | 60 |
| ఉల్లి | 60 |
| దొండ | 40 |
| బెండ | 40 |
| క్యారెట్ | 40 |
| అల్లం | 80,140 (కొత్త, పాతది) |
| కాకర | 50 |
| దోస | 50 |
| ఆనబకాయి | 30 |


**S.D. COLLEGE OF INFORMATION TECHNOLOGY**
(Co-Education) Estd: 2001
(Approved by AICTE, Affiliated to Adikavi Nannaya University)
Ph.No. 08819-229742, 99082 52508, Tanuku, W.G.Dist., 534211, www.svke.net

**Admissions Notification for ICET-2024 Categeory 'B' and SPOT**

Applications are invited from eligible candidates for the academic year 2024-25 under ICET-2024 categeory 'B' and spot admission in to the following full time MCA & MBA Programmes

| S.No. | Course | Categeory 'B' seats | Spot Admissions (Left over /Not Reported/Dropout seats) |
|---|---|---|---|
| 1 | MCA | 18 | 03 |
| 2 | MBA | 18 | 02 |

The candidates who have qualified / not qualified in ICET-2024 and not taken admission in any other college so far are eligible and they can attend for institutional **Categeory 'B'** and **Spot** admission in the college office from 30-09-2024 to 06-10-2024 at 10.00 AM to 4.00 PM with all original certificates, two sets of xerox copies and Tution Fee. Vacancies will be filled as per the guide lines given by the Convenor ICET-2024 admissions.

Place: Tanuku — **Chitturi Satya Usha Rani**
Date: 29-9-2024 — Secretary & Correspondent







63వ జయంతి సందర్భంగా..
మంచి మనిషి, నిరాడంబరులు,
దేవుడు డాక్టర్‌గా పేరుపొందిన ప్రజా వైద్యులు
డా॥ PLV ప్రసాద్ గారి
జయంతి సందర్భముగా వారిని స్మరించుకుంటూ...
శ్రీ బాలాజీ మెడికల్ స్టోర్స్
ప్రా॥ చలంచర్ల శరభేశ్వరరావు (నాని)
న